
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
20
శుక్రవారం 11 ఆగస్టు 2017



## అధికారమే లక్ష్యంగా పనిచేయాలి..



వివరాలు 3లో

2019 ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలి. ప్రజా సంక్షేమం కోసం మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అధికమొత్తంలో నిధులు విడుదల చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు సుమారు 70శాతం నిధులను కేంద్రమే భరిస్తోంది. పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి పథకం కింద రూ.125 చెల్లించే నిరుపేదలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుంది. రాబోవు ఎన్నికల్లో పట్నం నియోజకవర్గంలో పాగావేసేందుకు ప్రణాళికలు రూపొందించాలి.

**- బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆచారి**

# పిల్లల్లో బలహీనత

వివరాలు 7లో

- పౌష్టికాహారలోపమే ప్రధాన కారణం
- 6 నెలల నుంచి 6ఏళ్లలోపు పిల్లలపై అధ్యయనం
- సాధారణం కంటే 61.43శాతం మంది తక్కువ బరువు
- 20.85శాతం పిల్లల్లో అతి బలహీనత
- 24శాతం మందికి ఆరోగ్యపరమైన కారణాలతో బలహీనత
- చేవెళ్ల పరిధిలో 68.63శాతం పిల్లలకు అతి బలహీనత
- ఇబ్రహీంపట్నంలో పిల్లల ఆరోగ్యం భేష్





జిల్లాలో ఉన్న ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసు గల చిన్నారులు సగం మంది బలహీనంగా ఉన్నారు. దీనికి ప్రధాన కారణం పౌష్టికాహారమే కాకుండా ఆరోగ్యపరమైన సమస్యలతో అనేక మంది పిల్లలు బరువు తగ్గుతున్నట్లు అధ్యయనంలో తేలింది. సాధారణం కంటే 61.43శాతం మంది బలహీనంగా, 20.85శాతం అతి బలహీనంగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చేవెళ్ల పరిధిలో పిల్లల ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి. ఇక్క 18,255 మంది పిల్లలు ఉండగా ఇందులో కేవలం 8.6శాతం మంది మాత్రమే సాధారణ బరువు ఉన్నట్లు తేలింది. మాతాశిశు సంరక్షణ కోసం జిల్లాలోని 27 మండలాల్లో ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. పిల్లలకు, గర్భిణులకు, పాలిచ్చు తల్లులకు అనుబంధ పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు. రెఫరల్ సర్వీసులు, ఆహార ఆరోగ్య విద్య సేవలు అందిస్తున్నా బరువు తగ్గుదలను అరికట్టలేక పోవడం విచారకరం.

## తోడేస్తున్నారు..

- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- పర్మిట్ల పేరుతో చెరువులు, వాగులను తవ్వుతున్న ఇసుక వ్యాపారులు
- ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల్లో కృత్రిమ ఇసుక తయారీ
- కబోదిలా మారిన అధికార యంత్రాంగం
- చోటామోటా నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న ఇసుకాసురులు



అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులు

వివరాలు 11లో

## టాటా సంస్థల ఎదుట ఉద్యోగుల ధర్నా



ఆదిభట్ల టాటా సంస్థలలో పనిచేసే ఉద్యోగులు గురువారం విధులను బహిష్కరించి ధర్నాకు దిగారు. పని గంటలు అధికంగా చేయిస్తూ సరైన జీతం ఇవ్వడం లేదని, యాజమాన్యం అనేక రకాలుగా వేధింపులకు గురిచేస్తోన్నదని, దాదాపుగా 500మంది ఉద్యోగులు టాటా ఏరోస్పేస్ సంస్థ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

- వివరాలు 7లో..

## 16 నుంచి స్కూల్ గేమ్స్

- 46 క్రీడాంశాల్లో పోటీలు..
- అండర్ 14, 17 పిల్లలకు అవకాశం..
- నెల రోజుల పాటు క్రీడలు

7లో



## పార్లమెంట్ సమావేశాల్లో..

## వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- దళితులపై దాడులు ఆపాలి..
- ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యంమాదిగ
- కలెక్టరేట్ ఎదుట ధర్నా



ర్యాలీగా వస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

- వివరాలు 7లో..

## ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

# చదువుతోపాటు విద్యాయేతర అంశాల్లోనూ రాణించేలా కృషి

**● సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల వికారాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ శారదా వెంకటేశం**



**వికారాబాద్ అర్బన్ :** జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చదువుతో పాటు విద్యాయేతర అంశాల్లో తగిన శిక్షణ ఇచ్చి ఉత్తమ భవిష్యత్తు ఉండేలా తీర్చిదిద్దుతాం. జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు ఎనిమిది ఉన్నాయి. అందులో నాలుగు బాలికల పాఠశాలలు ఉండగా, నాలుగు బాలుర పాఠశాలలు ఉన్నాయి. కొత్తగడి బాలికల గురుకుల పాఠశాలలో 688 మంది విద్యార్థులు ఉండగా, కోకట్ యాలాల్ మండలంలో 640, బంట్వారం పాఠశాలలో 240, మోమిన్‌పేట గురుకుల పాఠశాలలో 240 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. బాలుర గురుకుల పాఠశాలల్లో అనంతగిరిపల్లిలో 670 మంది విద్యార్థులు, పెద్దేముల్‌లో 160, పరిగిలో 640, కొడంగల్ 240 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మోమిన్‌పేట గురుకుల పాఠశాలకు ఐదున్నర ఎకరాలు, కొడంగల్ పాఠశాలకు నాలుగున్నర ఎకరాలు, పెద్దేముల్ పాఠశాలకు ఐదు ఎకరాలు, బంట్వారం పాఠశాలకు ఎనిమిది ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని మహిళా డిగ్రీ కళాశాల ప్రస్తుతం మొయినాబాద్‌లో కొనసాగుతోంది. మొదటి, రెండవ సంవత్సరాల్లో విద్యా బోధన జరుగుతోంది. స్థానికంగా డిగ్రీ కళాశాలకు కావాల్సిన సరైన భవనం లేనందున డిగ్రీ కళాశాలను అక్కడ కొనసాగించాల్సి వస్తున్నది. మరో ఏడాది, రెండేళ్లల్లో ఆ డిగ్రీ కళాశాలను వికారాబాద్‌కు తీసుకువచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటికే కళాశాల నిర్మాణం కోసం కొంపల్లి సమీపంలో ఐదు ఎకరాల స్థలాన్ని అధికారులు అప్పగించారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తాం. ఈ సంవత్సరం స్కూల్ యూనిఫామ్ దుస్తులు ఇంకా రాలేదు. రాగానే విద్యార్థులకు అందజేస్తాం. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) సలహా మేరకు విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు నెలలో ఆరుసార్లు మాంసాహారం అందిస్తున్నాం. నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ అందిస్తున్నాం. ప్రతిరోజు కోడిగుడ్డు, మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నాం. పిల్లలకు సాయంత్రం స్నాక్స్‌గా బెల్లం చెక్కీలు, పకోడి, క్యారెట్ హల్వా అందజేస్తున్నాం. ఉదయం అల్పాహారం కింద పూరీ, బొండా తదితర పౌష్టికాహారం అందిస్తున్నాం. కొత్తగడిలో డ్రైనేజీ పనులు పూర్తయినప్పటికీ విద్యుత్ సంబంధమైన పనులు మిగిలిపోయాయి. అనంతగిరిపల్లిలో పనులు అలాగే ఉండిపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విషయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు తెలియజేశాం. కాంట్రాక్టర్‌ను తప్పించి మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించాలని కోరాం. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నారు. ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించిన వారు ఉన్నారు. 31న జరిగే గురుకుల ఉపాధ్యాయ పరీక్షలు పూర్తయిన తరువాత పూర్తిగా రెగ్యులర్ ఉపాధ్యాయులు వచ్చే అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో అన్నిరకాల పోటీలకు విద్యార్థులను పంపిస్తున్నాం. ఈ నెల 15న జరగనున్న స్వాతంత్ర్య వేడుకల్లో సైతం మా పాఠశాలల విద్యార్థులు వారి ప్రతిభను వేడుకల్లో ప్రదర్శించబోతున్నారు. గత సంవత్సరం 10వ తరగతిలో జిల్లాలో మా పాఠశాల విద్యార్థిని అత్యుత్తమ మార్కులు సాధించింది. మా విద్యార్థులు రాసిన ఆర్టికల్స్ పత్రికల్లో సైతం ప్రచురితమయ్యాయి. విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేలా కృషి చేస్తున్నాం.

## సామాజిక, ఆధ్యాత్మిక సేవల్లో స్ఫూర్తిదాయకం

# శ్రీ సత్యసాయి సేవాసమితి


**● పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణాలు**
**● మారుమూల గిరిజన తండాల్లో నీటి ట్యాంకులు**
**● విద్యార్థులు, యువకుల్లో ఆధ్యాత్మిక చింతనకు కృషి**
**● షాద్‌నగర్ ప్రాంతంతో సత్యసాయిబాబాకు అనుబంధం**

**ఆధ్యాత్మికం**

**షాద్‌నగర్‌టౌన్:** మానవ సేవయే సాయి సేవ.. అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి సేవాదళ్ సభ్యులు. సామాజిక, ఆధ్యాత్మిక సేవల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సత్యసాయి సేవాసమితి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పలు స్వచ్ఛంద సంస్థలకు భిన్నంగా తమదైన శైలిలో ఒకరి నుంచి రూపాయి ఆశించకుండా సామాజిక సేవల కోసం స్వయంగా సేవాదళ్ సభ్యులే డబ్బులు పోగుచేసుకుని పలు మారుమూల గ్రామాలతో పాటు గిరిజన తండాల్లో శాశ్వత సేవలు అందిస్తున్నారు. విద్యార్థులు, యువకులు, మహిళల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేందుకు నిరంతరం కృషిచేస్తున్నారు. చిన్నారుల్లో సైతం ఆధ్యాత్మిక చింతనను అలవర్చాలనే ఉద్దేశంతో బాలవికాస్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే....

పట్టణంలో సుమారు 20 సంవత్సరాల క్రితం కేవలం ఐదు మంది సభ్యులతో భగవాన్ శ్రీ సత్యసాయి భజన మండలి ఏర్పాటైంది. అయితే మండలిలో అత్యధికంగా సభ్యులు, భక్తులు చేరడంతో భజన మండలి నుంచి సేవా సమితిగా ఎదిగింది. 15 సంవత్సరాల నుంచి ఈ సంస్థలో సుమారు 60 కుటుంబాలకు చెందిన వారు చేరారు. దీంతో సేవాసమితి అప్పటి కన్వీనర్‌గా ఉన్న అశోక్‌రెడ్డి నేతృత్వంలో పలు సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని కేశంపేట మండలంలోని లింగందన గ్రామంలో ఇళ్లు లేని మూడు నిరుపేద కుటుంబాలకు శాశ్వత ప్రాతిపదికన మూడు పక్కా ఇళ్ల నిర్మాణాలు గావించి వారికి ధారాదత్తం చేశారు. సేవాదళ్ సభ్యులే స్వయంగా డబ్బులు జమ చేసి ఈ గృహాలను నిర్మించారు. ఈ గృహాల లబ్ధిదారుల్లో ఒకరు పుట్టు అంధుడు కాగా, మరో వ్యక్తి వికలాంగుడు కావడం విశేషం. మరొకరు నిండు వృద్ధుడు. అలాగే ఈ మండలంతో పాటు కొందుర్గు, ఫరూఖ్‌నగర్, కొత్తూర్ మండలాల్లోని పలు గిరిజన తండాల్లో తాగునీటి కష్టాలను చూసిన సమితి సభ్యులు మినీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని మల్లారెడ్డి గూడ వద్ద ఓ పెద్ద బస్ షెల్టర్‌ను కూడా నిర్మించారు. అలాగే మూడు నెలలకోసారి ఏదైనా గ్రామాన్ని ఎంచుకుని ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామ సేవ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలోని నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, మురుగు కాలువలు, రోడ్లు, ఆలయాలను శుభ్రం చేయడం, చిన్నారులకు బాలవికాస్ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక ప్రబోధాలు బోధించడం, మూగ జీవాలకు వైద్య సేవలు అందించడం, గ్రామంలోని పలు గృహాల్లో గృహ భజనలు నిర్వహించడం చేస్తూ వస్తున్నారు.

ఇక ఆధ్యాత్మిక సేవల విషయానికి వస్తే.... ప్రతి గురువారం పట్టణంలోని పద్మావతి కాలనీలో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం నగర సంకీర్తన, సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కులమతాలకతీతంగా దసరా, దీపావళి, ఉగాది, మహాశివరాత్రి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పర్వదినాల్లో ఉదయం నగర సంకీర్తన, సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



1956లో ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామ సమీపంలో నివాసముండే భూస్వామి నర్సింహారెడ్డి గృహానికి సత్యసాయి విచ్చేసినట్లు పూర్వీకులు చెబుతున్నారు. అక్కడ ఉన్న భవనంలో వారం రోజులు బస చేసి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు స్వయంగా నిర్వహించారని తెలిపారు. అలాగే ఇదే మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామానికి కూడా ఆయన వచ్చారని, పాలమూరు జిల్లాలోని పాలెం, జడ్చర్ల పట్టణాల్లో బస చేశారని చెప్తుంటారు. ఇదే మండలం బూర్గుల గ్రామానికి చెందిన అప్పటి హైదరాబాద్ స్టేట్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సత్యసాయిబాబా భక్తుడు కావడం విశేషం.



నిరుపేద మహిళకు నిత్యావసర సరుకులు అందిస్తున్న సేవాదళ్ సభ్యులు (ఫైల్)



సత్యసాయిబాబా వారం రోజుల పాటు బస చేసిన గృహం ఇదే (ఇన్‌సెట్‌లో) గృహస్తులతో మాట్లాడుతున్న సత్యసాయిబాబా (ఫైల్)

### సేవా తత్పరత కలిగిన వారికి సంస్థలో చోటు



సేవాతత్పరత కలిగిఉండి నిస్వార్థంగా సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందించే యువకులు సంస్థలో చేరవచ్చు. అయితే సంస్థ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేయాల్సి ఉంటుంది. ఎలాంటి దురలవాట్లకు లోను కాకుండా పదిమందికి మేలు చేసే గుణంతో ముందుకు సాగేవారిని ఆహ్వానిస్తున్నాం.

-వెంకటయ్య, సత్యసాయి సేవాసమితి కన్వీనర్

## ఆధ్యాత్మికతకు నిలయం సాయిధామం

**భక్తి**

**కీసర:** మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ సాయిధామ సాయిబాబా ఆలయం భక్తుల కోర్కెలు తీర్చుతూ కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. మండల పరిధి లోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని సాయిధామం స్వామీజీ సత్యాపందానందా స్వామిజీ ఆశీస్సులతో 30 సంవత్సరాల క్రితం తన సొంత ఖర్చుతో సాయిబాబా ఆలయం నిర్మించారు. విగ్రహ ప్రతిష్ఠ జరిగిన అనతి కాలంలోనే ఆలయం ఎంతో అభివృద్ధి సాధించింది. కాగా సాయిబాబా కోరిన కోర్కెలు తీర్చుతుండటంతో భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. సాయిబాబాకు అతి ప్రీతికరమైన వారం గురువారం రోజు భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యల్లో విచ్చేసి ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహిస్తారు. సాయిబాబా కోరిన కోర్కెలు తీర్చుతుండటంతో ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాగా స్వామిజీ కేవలం ఆధ్మాత్మికతకే ప్రాధాన్యత ఇవ్వకుండా ఆనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, గోశాల, గ్రంథాలయం, హోమియోపతి వైద్యశాల, ఉచిత విద్యాలయంతో పాటు పలు ధార్మిక సేవలు కొనసాగించి ఇటీవల స్వామి సన్నిధి చేరిపోయారు. అనంతరం భక్తులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ స్వామిజీ సత్యాపందా



సాయిధామం (ఇన్‌సెట్‌లో) సాయిబాబా

## పాత పించన్ సాధన దిశగా అడుగు పడాలి

**● పట్లోళ్ల అనిల్, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, టీఎస్‌సీపీఎస్‌ఈవ**

**ఉద్యోగపర్వం**



**బషీరాబాద్ :** 2014 సెప్టెంబర్-1న ప్రభుత్వ ఉద్యోగంలోకి ప్రతి ఒక్కరూ సీపీఎస్ అనే కొత్త విధానంలోకి నెట్టివేయబడినారు. ఈ సీపీఎస్ విధానంలో ఉద్యోగి జీతం నుంచి (బేసిక్-డీఏ) 10 శాతం తీసుకుని కూడా పదవీ విరమణ తర్వాత పించన్ ఇవ్వడంలేదు. పాత పించన్ విధానంలో జీతంలో నుంచి ఒక్క రూపాయి తీసుకోకపోయినా పించన్ అమలు చేస్తున్నారు. ఉద్యోగులందరూ ఒకే విధమైన ఉద్యోగ బాధ్యతలు చేస్తున్నప్పుడు ఇలా వ్యత్యాసం చూపడం సరికాదు. అందుకే ఉద్యోగులందరూ టీఎస్‌సీపీఎస్‌ఈవ (తెలంగాణ స్టేట్ కంట్రీబ్యూటరీ పించన్ సిస్టం ఎంప్లాయిస్ అసోసియేషన్) ఒకే గొడుగు కిందకు వచ్చి సీపీఎస్ రద్దు దిశగా పోరాటాన్ని కొనసాగిస్తున్నాం. ఇందులో భాగంగా ఫిబ్రవరి 26న నిజాం కళాశాలలో 36 వేల పైచిలుకు ఉద్యోగులతో శంఖారావం నిర్వహించి సెప్టెంబర్ 1న సామూహిక సెలవుకు సన్నద్ధం అయినాం. ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రభుత్వంగా పేరుగాంచిన తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి భారతదేశంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి నెంబర్ వన్‌గా ఉండాలని ఉద్యోగుల తరపున కోరుతున్నాను.

## చికిత్స పొందుతున్న గీత కార్మికుడి మృతి

**మాడ్గుల:** మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన పందుల రామస్వామి (43) గీతాకార్మికుడు చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు సర్పంచ్ వెంకటేశ్వర్ల గౌడ్ తెలిపారు. గ్రామస్థుల వివరాల ప్రకారం వారం కిందట ప్రమాదశాత్తు తాటిచెట్టుపై నుండి కింద పడి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రామస్వామి మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

### మరో ఘటనలో..

**షాదనగర్‌రూరల్:** మండలంలోని చౌలపల్లి శివారులో గల కర్నకుంట తండా శివారులో బుధవారం మధ్యాహ్నం ఆటో బోల్తాపడిన ఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఆవ పోచయ్య(50) అనే వ్యక్తి, మరికొందరు ఆటోలో వస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం వల్ల బోల్తా పడింది. తీవ్రంగా గాయపడిన పోచయ్యను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.

## పాముకాటుకు వ్యవసాయ కూలీ మృతి

**కొత్తూర్:** మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర నర్సింహ్మా (52)అనే వ్యవసాయ కూలీ పాము కాటుకు గురై మృతిచెందాడు. కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం...ఇంట్లో నిద్రిస్తున్న నర్సింహ్మాను గురువారం తెల్లవారుజామున పాము కాటు వేయడంతో కుటుంబసభ్యులు గమనించి చికిత్స నిమిత్తం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడుకి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. వ్యవసాయ కూలీ పనిచేస్తూ జీవిస్తున్న నర్సింహ్మా కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా అదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## టీవోఎస్‌ఎస్ సప్లిమెంటరీ పరీక్షలు

**(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :**

అక్టోబర్‌లో నిర్వహించే తెలంగాణ సార్వత్రిక విద్య (టీవోఎస్ఎస్) సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి విద్యార్థులు తత్కాల్ ఫీజుల తేదీలు ఖరారయ్యాయి. ఈనెల 16 నుంచి 21 వరకు ఇంటర్మీడియట్ తత్కాల్ పరీక్ష ఫీజు రూ. 500, పదో తరగతికి తత్కాల్ పరీక్ష పీజు 500 చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు ప్రతి సబ్జెక్టుకు రూ.150, పదో తరగతికి ప్రతి సబ్జెక్టుకు రూ.వంద మీసేవా, ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా చెల్లించాలని డీఈవో సత్యనారాయణరెడ్డి తెలిపారు. తెలంగాణ సార్వత్రిక విద్య (టీవోఎస్ఎస్)లో భాగంగా సప్లిమెంటరీ పరీక్షలు 05-10-2017 నుంచి 14-10-2017 వరకు నిర్వహిస్తున్నట్లు అదే విధంగా 20-10-2017 నుంచి 22-10-2017 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన పరీక్షల ఫీజులు నిర్ణీత గడువులో చెల్లించాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**కడ్తాల్:** ఆర్టీసి బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు గాయపడిన సంఘటన మండల కేంద్రం సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద శ్రీశైలం -హైద్రాబాద్ జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల మండలం రావిచేడ్ గ్రామానికి చెందిన గొల్లపల్లి రవి ద్విచక్రవాహనంపై మైసిగండి వెళ్లి తిరుగు ప్రయాణమయ్యాడు. టోల్‌ప్లాజా సమీపంలో హైద్రాబాద్ నుంచి ఎదురు కల్వకుర్తి వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వస్తున్న రవికి గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నిలిపివున్న లారీపై దొంగల దాడి



దొంగలు దాడిచేసిన లారీ ఇదే

**కొత్తూర్:** సాంకేతిక లోపంతో రోడ్డు ప్రక్కన నిల్చున్న లారీపై దొంగలు రాళ్ళతో అద్దాలు బద్దలు కొట్టి లారీలో నిద్రిస్తున్న డ్రైవర్‌పై దాడిచేసి నగదుతో పాటు సెల్‌ఫోన్ దొంగిలించుకపోయిన సంఘటన కొత్తూర్ పారిశ్రామికవాడలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. షాద్‌నగర్ రూరల్ సీఐ మధుసూదన్ తెలిపిన ప్రకారం...పారిశ్రామికవాడ పక్కనే గల సీఎంటీఎల్ గోదాం నుంచి డ్రైవర్ రాంజకన్ చౌహన్ లారీలో లోడ్ నింపుకుని బయటకు వస్తుండగా, లారీలో సాంకేతిక సమస్య తలెత్తడంతో రోడ్డు ప్రక్కన నిలుపుకుని డోర్ అద్దాలు వేసుకుని అందులో నిద్రించాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత నలుగురు గుర్తు తెలియని దొంగలు రాళ్ళతో లారీ అద్దాలపై దాడి జరిపారు. ఈ దాడిలో డ్రైవర్ చౌహాన్ గాయాలకు గురై నిద్ర ఉపక్రమించాడు. దొంగలు లారీ లోపలికి ప్రవేశించి డ్రైవర్ చౌహన్ దగ్గర ఉన్న తొమ్మిది వేల రూపాయల నగదుతో పాటు సెల్‌ఫోన్, లారీకి చెందిన జాక్‌ను దొంగిలించుకుని పరారి అయ్యారు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ మధుసూదన్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ డ్రైవర్ చౌహాన్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చౌహాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుల కోసం ప్రత్యేక గాలింపులు చేపట్టినట్లు సీఐ మధుసూదన్ తెలిపారు.

# ‘అధికారమే లక్ష్యంగా పనిచేయాలి’

**● బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆచారి**

**మంచాల:** 2019 ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ మండల కార్యవర్గ సమావేశం గురువారం తిప్పాయిగూడలో జరిగింది. బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.ఆచారి ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రేణులకు దశానిర్దేశం చేశారు. ప్రజా సంక్షేమం కోసం ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం తెలంగాణకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేస్తోందని చెప్పారు. సబ్‌ప్లాన్, రోడ్లు, ఉపాధిహామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు సుమారు 70 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. ఈ నిధులన్నింటినీ సరైన ప్రాతిపదికన వినియోగించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి పథకం కింద రూ.125 చెల్లించే నిరుపేదలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని వివరించారు. స్థానిక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో పట్నం నియోజకవర్గంలో పాగా వేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఇంకా చెన్నారెడ్డిగూడకు చెందిన ముచ్చర్ల నవీన్‌యాదవ్, తిప్పాయిగూడకు చెందిన గోరెంకల శ్రీనివాస్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు. మండల అధ్యక్షుడు మాదగోని రాజుగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొత్త అశోక్‌గౌడ్, పోరెడ్డి నర్సింహారెడ్డి, జాతీయ సెన్సార్‌బోర్డు సభ్యుడు బోసుపల్లి ప్రతాప్, డబ్బీకార్ లక్ష్మన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.లచ్చిరెడ్డి, వైస్‌ఎంపీపీ దన్నెబాషయ్య, జగదీష్‌యాదవ్, బి.రమేష్, టి.శ్రీనివాస్‌గౌడ్, మారమోని శ్రీశైలం, జంగయ్యగౌడ్, వి.వెంకట్‌రెడ్డి, మారయ్య, ఒగ్గు శ్రీనివాస్, జక్కాహరీష్, పాండు, మహేందర్, సంతోష్‌కుమార్, నూకం రాజు, రాజేందర్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, సత్తయ్య, చిల్లాపురం మధు, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ‘స్వామినాథన్ కమిషన్ సిఫారస్‌లు అమలు చేయండి’

**● రాష్ట్రరైతు సంఘ అధ్యక్షుడు జంగారెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న జంగా రెడ్డి

**యాచారం:** రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారస్‌లను అమలుచేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడు పెసరకాయల జంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రైతు సంఘ సమావేశం గురువారం యాచారంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రాష్ట్రంలో 29లక్షల ఎకరాల్లో పత్తి పంట వేయాల్సి ఉండగా ఈసారి 43 లక్షల ఎకరాల్లో పత్తిపంట వేశారన్నారు. మొక్కజొన్న16లక్షల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా 13లక్షల ఎకరాల్లో వేశారని, సోయచిక్కుడు 7లక్షల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా 4లక్షల ఎకరాల్లో సాగు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని విమర్శించారు. రుణమాఫీ చేసినా నేటికి రైతులకు బ్యాంకర్లు కొత్తగా పంట రుణాలివ్వడంలేదని దుయ్యబట్టారు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని విమర్శించారు. రైతుల పట్ల వివక్ష చూపడం తగదని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో 43 లక్షల మేర అప్పులు రైతులపై ఉన్నాయని, 83శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆందోళన చెందారు. రంగారెడ్డి జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు బి.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనట్లు ఆయన విమర్శించారు. ఈ ఏడాది అంతంత మాత్రంగానే వానలు కురిసినా పంటలు చేతికందే పరిస్థితి లేదని ఆందోళన చెందారు. రైతుల పట్ల మొసలి కన్నీరుకార్చడం ఈ ప్రభుత్వానికి అలవాటైందన్నారు. జిల్లాలో ఒక్క కౌలు రైతుకు కూడా రుణం అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని దుయ్యబట్టారు. అప్పుల బాద భరించలేక చనిపోయిన రైతులను ఆదుకోలేకపోయిందన్నారు. సమావేశంలో రైతు సంఘ నాయకులు ధావ్‌నాయక్, రవీందర్, ముసల్లయ్య, శ్యాంసుందర్, వెంకటరమణ తదితరులున్నారు.

## ‘ఎస్టీయూ 70 వసంతాల వేడుకలను జయప్రదం చేయండి’

**(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :**

ఏడు దశాబ్ధాలుగా ఉద్యమాలతో ముందుకు సాగుతున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 70 వసంతాల ఉద్యమోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఎస్టీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్, పరమేశ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏవి. సుధాకర్ కోరారు. 1947 జూన్ 9న సంఘం ఏర్పడిందని, నాటి నుంచి ఉపాధ్యాయ హక్కులకై పోరాడుతూనే ఉందని, నేడు ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలు సంఘ పోరాటాల వల్ల సాధించుకున్నవేనని తెలిపారు. ఈ నెల 14న వేడుకలను రంగారెడ్డి జిల్లా స్వామిశంకర్ గార్డెన్స్ హయత్‌నగర్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భుజంగరావు, సదానంద్‌గౌడ్, హాజరవుతున్నట్లు, ఉపాధ్యాయులు అధికశాతం పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## చిరు జల్లులతో పంటలకు ఊరట

**● జిల్లాలో 15.4 మి.మీ వర్షపాత నమోదు**

**(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :**

జిల్లాలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా ముఖం చాటేసిన వరుణుడు కరుణించటంతో రెండు రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ఎండిపోయే దశకు చేరుకున్న జొన్న, మొక్కజొన్న, పత్తి పంటలకు కాస్తా ఊరట లభించింది. కానీ... వరి నాట్లకు సరిపోలేదని రైతులు పేర్కొంటున్నారు. గురువారం కురిసిన వర్షానికి 15.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా 62.2 మీ.మీ వర్షపాత యాచారం మండలంలో కురిసింది. సరూర్‌నగర్‌లో 27.6 మీ.మీ, కేశంపేటలో 23.6 మీ.మీ, రాజేంద్రనగర్ 35.6 మీ.మీ, చేవెళ్ల 23.8 మీ.మీ, మొయినాబాద్‌లో 20.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వారం రాజుల పాటు వర్షాలు సంవృద్ధిగా కురవాలని రైతులు వరణ దేవుడిని వేడుకుంటున్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**యాచారం:** విద్యార్థులను ఆరోగ్యవంతులుగా మార్చడం కోసమే ప్రభుత్వం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందని ఎంపీపీ రమావత్‌జ్యోతి నాయక్ చెప్పారు. గురువారం కస్తూరిభా హాస్టల్‌లో బాలికలకు నులిపురుగు ల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. బాలికలు ఆటలాడి చేతులు కడుకోక్కుండా భోజనం చేయరాదన్నారు. మలవిసర్జన తరువాత కూడా విధిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ప్రభుత్వం హాస్టల్స్‌కు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హాస్టల్ ప్రత్యేకాధికారి అరుణశ్రీ, వైద్యాధికారులు డాక్టర్ కరుణశ్రీ, డాక్టర్ ప్రభాకర్ ఉన్నారు.

### ప్రొటోకాల్ పాటించని జడ్పీటీసీ .. ఆవేదన చెందిన ఎంపీపీ

నేను లేకుండా కస్తూరిబాహాస్టల్‌లో జడ్పీటీసీ బాలికలకు నులిపురుగుల మాత్రలు ఎందుకు పంపిణీ చేశారని ఎంపీపీ రమావత్‌జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ ఆవేదన చెందారు. ఎంపీపీ లేకుండా ఆదరబాదరాగా మాత్ర లు పంపిణీ చేయాల్సిన అవసరమేమొచ్చిందని ఆమె ప్రశ్నించారు. కాగా ఇదే విషయమై జడ్పీటీసీ కె.రమేష్‌ను వివరణ కోరగా కస్తూరిబాహాస్టల్‌లో 12:30 గంటల నుంచి 1:30 గంటల దాక ఎంపీపీ కోసం వేచి ఉన్నా ఆమె రాలేదన్నారు. ఆమె రాకపోవడంతో తనకు వేరే పని ఉండడంతో మాత్రలు పంపిణీ చేసి వెళ్లినట్లు ఆయన చెప్పారు. పార్టీలో వర్గవిభేదాలకు కారణమవుతున్నాయని స్థానిక నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.



మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలోని హరిజనవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో కేఎంఆర్ పౌండేషన్ వారు విద్యార్థులకు బెంచీలు, ఉపాధ్యాయులకు టేబుల్స్, కుర్చీలు అందజేశారు. సర్పంచ్ రాములు మాట్లాడుతూ... కేఎంఆర్ పౌండేషన్ వారు కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని అన్నారు. -మొయినాబాద్

# పిల్లలకు నులిపురుగుల మాత్రలు తప్పనిసరి

## ఆరోగ్య సిబ్బంది మేర్లిన్, మార్తా

**చేవెళ్ల రూరల్ :** పిల్లలకు నులిపురుగుల మాత్రలు తప్పక వేయించాలని ఆరోగ్య సిబ్బంది మేర్లిన్, మార్తాలు తెలిపారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఆరోగ్య సిబ్బంది పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలకు తరుచూ కడుపులో నొప్పి వస్తుంటుందని, పిల్లలు తినే ఆహారంలోని పోషకాలను నాశనం చేసి రక్తహీనతను కలగజేస్తాయని చెప్పారు. పిల్లలో చురుకుదనం తగ్గి బలహీనంగా తయారవుతున్నారని తెలిపారు. శారీరక, మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారన్నారు.

1-19 సంవత్సరాల వయసు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాల, కళాశాల, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాల వద్ద ఉచితంగా మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**మొయినాబాద్‌లో :** పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే వారికి మంచి పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని సర్పంచ్ నాగులపల్లి బాలమణి అన్నారు.



చేవెళ్లలో పిల్లలకు మాత్ర వేస్తున్న సిబ్బంది

మండలంలోని చిన్నమంగళారం గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్యం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పిల్లల కోసం ఆరోగ్య శాఖ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పిల్లలు పోషకాహార లోపంతో, రక్తహీనతతో ఎప్పుడు అలసిపోతారని చెప్పారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలించడానికి అందరు కలిసిరావాలని మండల వైద్యాధికారి రాగమాలిక తెలిపారు. ఈ సమావేశంలో సీహెచ్‌వో నర్సింగ్‌రావు, ఏఎన్‌ఎం జ్యోతి తదితరులు ఉన్నారు.



షాబాద్‌లో మాత్ర వేస్తున్న ఎంపీపీ జ్యోతి

**షాబాద్‌లో :** నులి పురుగుల నివారణకు ప్రతి ఒకరు కృషి చేయాలని ఎంపీపీ జ్యోతి అన్నారు. గురువారం షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ స్రవంతితో కలిసి మండల పరిధిలోని కక్కులూర్, సర్దార్‌నగర్, అంగన్‌వాడీ సెంటర్లలో ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలకు అల్బెండజోన్ మాత్రలు క్రమం తప్పకుండా వేయడం వల్ల అనేక ప్రయేజనాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**శంకర్‌పల్లిలో:** పిల్లలకు తప్పనిసరిగా ఆల్‌బెండజోల్ మాత్రలు వేయించాలని మోకిల సర్పంచ్ ఆనంద్ పేర్కొన్నారు. మోకిల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నులిపురుగుల నివారణ కోసం మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలని అన్నారు. డాక్టర్ల సూచనల మేరకు నడుచుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునందన్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



మోకిల పాఠశాలలో మాత్ర వేస్తున్న సర్పంచ్ ఆనంద్



మొయినాబాద్‌లో మాట్లాడుతున్న వైద్య సిబ్బంది

## దలైలామాని కలిసిన ఎంపీ విశ్వేశ్వరరెడ్డి

దేశరాజధానిలో జరిగిన 'హార్ట్‌ఆఫ్ హ్యాపీనెస్'లో పాల్గొన్న బౌద్ధగురువు దలైలామాను టీఆర్‌ఎస్ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి కలిశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో భారత్, చైనా సరిహద్దుల దగ్గర పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, రెండు దేశాల ప్రజలు ఆనందంగా ఉంటేనే అక్కడ ప్రశాంతత నెలకొంటుందని దలైలామా వెల్లడించారని ఎంపీ వివరించారు. **- ఆంధ్రజ్యోతి, న్యూఢిల్లీ**

## ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకోవాలి



పోస్టర్‌ను ఆవిష్కరించిన సవితారెడ్డి

**శంకర్‌పల్లి:** ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని మాజీ హోంమంత్రి సబితారెడ్డి డిమాండు చేశారు. తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో నిర్వహించే సమరశంఖం గోడ పత్రికను గురువారం నగరంలోని ఆమె నివాసంలో ఆవిష్కరించారు. నీళ్ల నిధులు నియామకాలు అనే ఉద్దేశంతో ఏర్పడిన తెలంగాణను ముఖ్యమంత్రి భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఉద్యోగుల నియామకాలు వెంటనే చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి. అసోసియేట్ అధ్యక్షుడు రవి, జిల్లా అధ్యక్షుడు తాహేర్ ఆలి, ప్రధానకార్యదర్శి అశోక్, ఉపాధ్యాక్షుడు మునీర్‌పాష, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, రాముశర్మ ఉన్నారు.

## 'నాణ్యమైన భోజనం అందించాలి'

**షాబాద్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో పద్మావతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్య అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 'హోటల్ పెంటయ్య మరణం పార్టీకి తీరనిలోటు'

**చేవెళ్ల రూరల్ :** రామన్నగూడెం సీపీఐ గ్రామ సహాయ కార్యదర్శి హోటల్ పెంటయ్య మరణం పార్టీకి తీరని లోటు అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి, ప్రభులింగం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్గని సూధాకర్‌గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని రామన్నగూడ గ్రామానికి చెందిన హోటల్ పెంటయ్య గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందరని చెప్పారు. అయితే గురువారం ఉదయం పార్టీ కార్యకర్తలతో కలిసి పెంటయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వడ్ల సత్యానారాయణ, శివయ్య, ఎండి మగ్బుల్ తదితరులు ఉన్నారు.

## ఎస్‌టీయూ 70 వసంతాల ఉద్యమోత్సవ కరపత్రం విడుదల

**మొయినాబాద్ :** రాష్టోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) 70 వసంతాల ఉద్యమోత్సవ కరపత్రాన్ని గురువారం ఎస్‌టీయూ ఆధ్వర్యంలో విడుదల చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ నాగయ్య, ఎంఈవో వెంకటయ్య చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌టీయూ మండల అధ్యక్షుడు విఠల్‌రెడ్డి మాట్లాడుతూ, 1947లో నిజాం ప్రభుత్వంలో హైదరాబాద్ స్టేట్ టీచర్ యూనియన్‌గా పురుడు పోసుకుని 70 సంవత్సరాలు పూర్తి చేసుకుందని చెప్పారు.



శిక్షణ పూర్తిచేస్తున్న అభ్యర్థికి సర్టిఫికెట్ ప్రదానం

## ముగిసిన ఇంటలిజెన్స్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ

● ఎస్ఐబీ ఐజీ సజ్జనర్

**మొయినాబాద్ :** నగర శివారులోని మొయినాబాద్‌లో ఉన్న ఇంటలిజెన్స్ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ (ఐఐటీఏ) అకాడమిలో పదిరోజులుగా డీఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ, గ్రేహౌండ్స్, ఐఎస్‌డబ్ల్యూ సిబ్బందికి ఆర్ఎస్పీపై శిక్షణ ఇస్తున్నారు. గురువారం శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎస్ఐబీ, ఐజీ. సజ్జనర్ హాజరైన అభ్యర్థులకు ధ్రువపత్రాలను అందించారు. రాష్ట్రానికి సంబంధించిన 43 మంది పోలీస్ అధికారులకు పదిరోజుల పాటు ఆర్ఎస్పీపై శిక్షణ ఇచ్చారు. బాంబులను ఎలా గుర్తించడం, గుర్తించిన బాంబులను నిజమైనవేనా, నిజమైన బాంబులయితే వాటిని ఎలా నిర్వీర్యం చేయాలి అనే తదితర అంశాలపై శిక్షణ తరగతులు కొనసాగించారు. అంతకు ముందు ఐఐటీఏలో ఇచ్చే శిక్షణల గురించి అడిగి తెలుసుకున్నారు. పరిపాలన విభాగం భవనంతో పాటు శిక్షణా సంస్థ తదితర వాటిని చూశారు. అనంతరం అభ్యర్థులతో మాట్లాడారు. సిబ్బంది పొందిన శిక్షణ తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సీఐ సునీత తదితరులు ఉన్నారు.

## 'కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వం'

**చేవెళ్ల రూరల్ :** ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తుందని ఏబీవీపీ చేవెళ్ల శాఖ కన్వీనర్ రాఘవేందర్ తెలిపారు. గురువారం ఏబీవీపీ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ సందర్భంగా చేవెళ్లలోని పలు కళాశాలలు, స్కూళ్లను ఏబీవీపీ నాయకులు బంద్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఏబీవీపీ నాయకులను పోలీసులు లాఠీచార్జి చేయడం దారుణమన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**షాబాద్‌లో :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిర్వహించిన విద్యా సంస్థల బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూసివేయించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వండల కన్వీనర్ మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న రూ 1700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. అనుమతులు లేని 29 కళాశాలలను సీజ్‌చేయాలన్నారు. కారక్రమంలో ఏబీవీపీ నాయకులు అరుణ్‌కుమార్, శివ, మల్లేష్, చంద్రకిరణ్, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్లలో ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు

**శంకర్‌పల్లిలో:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఏబీవీపీ చేవెళ్ల భాగ్ కన్వీనర్ సాకేత్‌రెడ్డి డిమాండు చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శంకర్‌పల్లిలో గురువారం విద్యా సంస్థలను బంద్ చేశారు. అనంతరం ఆయన విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులతో ఇబ్బందులు

● అధికారులు పట్టించుకోవాలని చిరువ్యాపారుల డిమాండ్

**చేవెళ్ల రూరల్ :** మండల కేంద్రంలో మిషన్ భగీరథ పథకం పైప్‌లైన్ల తవ్వకాలు ఆలస్యంగా నిర్వహిస్తుండంతో చిరువ్యాపారులు నష్టపోతున్నారని పలువురు వ్యాపారులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో గురువారం చిరువ్యాపారులు కృష్ణగౌడ్, దుర్గయ్య, బషీర్ తదితరులు మిషన్ భగీరథ పనుల గుంతలను పరిశీలించారు. మిషన్ భగీరథ పనులు నిర్వహించే అధికారులు నిర్లక్ష్యం వలనే పనులు చాలా ఆలస్యంగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. పైప్‌లైన్‌ల తవ్వకంతో చిరువ్యాపారులు పూర్తిగా దుకాణాలు మూసివేయడం జరిగిందని దీంతో జీవనం గడవని పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పనులు వేగవంతం చేయాలని లేనిచో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## కొనసాగుతున్న పహాణీల పరిశీలన

**మాడ్గుల** : మండలంలోని వివిధ గ్రామాలలో పహాణీల పరిశీలన కార్యక్రమం కొనసాగుతుందని తహసీల్దార్ పాండునాయక్ తెలిపారు. ఆయా గ్రామాలలో 5 టీంలను ఏర్పాటు చేసి కాస్తు మీద ఎవరు ఉన్నారు, భూమి ఎవరిదని రైతులను అడిగి తెలుసుకుంటున్నారు. నేరుగా భూముల వద్దకు వెళ్లి విచారణ చేస్తున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో గురువారం తహసీల్దార్ పాండు నాయక్, ఆర్ఐ ఖయ్యూం, మోక మీదికి వచ్చి రైతులతో కలిసి భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, నరేందర్, మల్లయ్య, ఎల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరుణించిన వరుణుడు



మొక్కజొన్నకు జీవం పోసిన వర్షం.. ఆశలు రేకెత్తిస్తున్న పత్తి చేను

- ఖరీఫ్ పంటలకు జీవం పోసిన వర్షం
- కళకళలాడుతున్న పత్తి, మొక్కజొన్న పంటలు
- కూరగాయల పంటలకు ఊతం
- ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

**ఆమనగల్లు** : అన్నదాతలను వరుణుడు కరుణించాడు. కొనఊపిరితో ఉన్న పంటలకు జీవం పోశాడు. రెండు రోజులుగా పడుతున్న వర్షాలు ఖరీఫ్ పంటలకు ఎంతగానో ఊరటనిచ్చాయి. ఎండి పోయే దశలో ఉన్న పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది, వరి, ఇతర కూరగాయల పంటలకు కొద్దిపాటి వర్షమైనా జీవం పోసినట్లైంది. ఖరీఫ్ ప్రారంభంలో పడిన తొలకరి వర్షాలకు ఈ ఏడాది సకాలంలోనే ఖరీఫ్ పంటలను సాగు చేశారు. వర్షాలు అనుకూలి స్తాయని సాగు విస్తీర్ణాన్ని కూడా పెంచారు. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న పంటలు ఎక్కువగా సాగు చేశారు. పెట్టుబడులకు కూడా వెనకాడలేదు. కాగా నెలరోజుల పాటు వర్షాల జాడలేక పంటలకు నీరందక చాలా వరకు ఎండుముఖం పట్టాయి. వారం రోజుల్లో వర్షాలు పడకపోతే పంటలపై ఆశలు వదులుకోవాల్సిందేనన్న తరుణంలో వరుణ దేవుడు రైతులపై దయతలిచాడు. రెండు రోజుల వ్యవధి లోనే తడంది పంటలు పచ్చగా కళకళలాడు తున్నాయి. రైతులు, రైతు కూలీలు మళ్ళీ వ్యవసా య క్షేత్రాల్లో బిజీగా కన్పిస్తున్నారు. వరిచేలకు కూడా వర్షం ఊరటనిచ్చింది. మరో రెండు, మూడు వర్షాలు ఇలాగే పడితే కూరగాయల పంటల దిగుబడి కూడా పెరిగి ధరలు అందుబాటులోకి వస్తాయని పేర్కొంటున్నారు. తేలికపాటి భూముల లో వేసిన పత్తి పంటకు ఈ వర్షాలు ఊపిరినందించాయి. పక్షం రోజులుగా ఉక్కపోత, ఎండతో ఉక్కిరిబిక్కిరి అయిన జనం వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధిలో ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం వేల హెక్టార్లలలో పెరిగింది. ప్రధానంగా అన్ని చోట్ల 80 నుంచి 90 శాతం పత్తి పంటనే ఎక్కువగా సాగు చేశారు. మూడేళ్ళు వరుసగా కరువుతో నష్టాలను చవిచూసిన రైతులు ఈ సారైనా తమ కష్టాలు తొలగుతాయని కొండంత ఆశతో ఉన్నారు.

## పాఠశాల సమయానికి బస్సులేవి?

**మంత్రి ఆదేశాలు బేఖాతర్**



టాపుపై ప్రయాణం చేస్తున్న విద్యార్థులు

**కడ్తాల్** : మండల పరిధిలోని రావిచేడ్, మక్తమాదారం, న్యామతాపూర్, నాగిరెడ్డి గూడ, టాక్‌రాజ్‌గూడ, రేక్య తండా, మాదారం గేట్‌లనుంచి పాఠశాల సమయానికి అదనపు బస్సులను నడిపించాలని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి కి ఇటీవల రావిచేడ్ పర్యటన సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యర్థించారు. స్పందించిన మంత్రి వెంటనే పాఠశాలలు, కళాశాల సమయానికి బస్సులను నడపాలని సంబందిత ఆర్టీసి అధికారులకు ఆదేశించారు. అయినప్పటికి సరైన సమయంలో బస్సులు నడపక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రావిచేడ్ నుంచి ఉదయం 10 గంటలకు నడిచే బస్సునే గంట ముందు నడిపిస్తున్నారు తప్ప అదనంగా బస్సును వేయలేదు. 200 మంది విద్యార్థులకు ఒకే బస్సు ఉండడంతో సరిపోక ప్రైవేట్ ఆటోలను ఆశ్రయిస్తున్నారు. కడ్తాల నుండి సాయంత్రం వేళల్లో పాఠశాల విడిచే సమయంలో బస్సులు లేక రాత్రి ఏడు గంటల వరకు విద్యార్థులు వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి పాఠశాల సమాయాలకనుగుణంగా అదనపు బస్సులను నడపాలని ఆయా గ్రామాల ప్రజలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# 22,919 మంది చిన్నారులకు మాత్రల పంపిణీ లక్ష్యం

- నులిపురుగుల నివారణకు చర్యలు
- విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేసిన పాఠశాలల యాజమాన్యాలు



ఆమనగల్లు, తలకొండపల్లిలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**ఆమనగల్లు** : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థులకు గురువారం నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమనగల్లు ఉమ్మడి మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలో గల 99 పాఠశా లలు, 86 అంగన్‌వాడీ కేంద్రాలు, నాలుగు కళాశాలలకు చెందిన 22,919 మంది విద్యార్థులు, చిన్నారులకు నులిపురుగు నివారణ మాత్రల పంపిణీకి అధికారులు ఏర్పాట్లుచేశారు. నులిపురుగు నివారణ కార్యక్రమ అమలుతీరును ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఆమనగల్లు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ,బస్టాండ్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ హరిప్రసాద్ ప్రారంభించారు. ఎంఈఓ రామేశ్వర్‌రెడ్డి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ తీరును పరిశీలించారు. ఆమనగల్లు మాజీ సింగిల్ విండో ఛైర్మన్ తల్లోజు వెంకటయ్య, హెచ్.ఎంలు వినూత, మహలింగం, ఎస్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కసిరెడ్డి పరుషోత్తం రెడ్డి, వైద్య సిబ్బంది శ్రీనివాస్, రాకేశ్ సింగ్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి** : అన్ని గ్రామాలలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం విద్యార్థిని, విద్యార్థులకు, చిన్నారులకు తలకొండపల్లి, గట్టిప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గట్టిప్పలపల్లిలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అజీమ్ నులిపురుగు మాత్రల పంపిణీ ప్రారంభిం చారు. సర్పంచ్ జంగమ్మ మైసయ్య, ఉప సర్పంచ్ హరికిషన్ రెడ్డిలు ఉన్నారు. తలకొండపల్లిలో జడ్పిటిసి నర్సింహ ప్రారంబించి విద్యార్థులకు నులిపురుగు మాత్రలు వేశారు. డాక్టర్‌శారద, ఖాజాపాష, ఉపసర్పంచ్ యాదయ్య పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా

**● ఎమ్మెల్యే వంశీ**



మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మాడ్గుల** : మాడ్గుల మండలంలోని అన్ని గిరిజనుల తండాలకు బీటీ రోడ్లు నిర్మించి రవాణా సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి తెలిపారు. ఆర్కపల్లి పల్గుతాండ నుంచి నర్సాయిపల్లి బీటీ రోడ్డు వరకు మట్టి రోడ్డు మరమత్తు పనులను గురువారం ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ప్రారంభించారు. నర్సంపల్లి పంచాయతీ పరిధిలోని చెట్లగుట్ట తండాలో గిరిజనులు నిర్వహించుకున్న మొలకల పండుగలో వంశీచంద్‌రెడ్డి పాల్గొన్నారు. ఇర్విన్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వంశీచంద్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ మార్కెట్ ఛైర్మన్ భట్టు కిషన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, నాయకులు వాసు, గోపాల్, తిరుపతి రెడ్డి, శేఖర్‌గౌడ్, శ్రీను, శ్రీరాములు పాల్గొన్నారు.

## 'హరితహారం లక్ష్యాలను పూర్తిచేయాలి'

**తలకొండపల్లి** : హరితహారం లక్ష్యాల పూర్తికి ఈజిఎస్ అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని తలకొండపల్లి ఎంపిడిఓ శ్రీనివాసాచార్యకోరారు.గ్రామాలలో మహిళలు, యువకులు, రైతులు, విద్యార్థులు ఉద్యమంగా మొక్కలు నాటేలా చూడాలని ఆయన సూచించారు. తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం హరితహారం కార్యక్రమంపై ఈజిఎస్ అధికారులు, సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏపిఓ తిరుపతాచారి, ఈసి కిషన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాలల బంద్ విజయవంతం



ఆమనగల్లులో ర్యాలీ

**ఆమనగల్లు** : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించిన ఏబివిపి నాయకులు,విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జిని నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో గురువారం కళాశాలల బంద్ నిర్వహించారు. ఏబివిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ కళాశాలను మూసివేయించగా, ప్రైవేట్ కళాశాలలను నిర్వాహకులు స్వచ్ఛందంగా బంద్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులతో కలిసి ఏబివిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గణేశ్ గౌడ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.1400 కోట్లు ఫీజ్ రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏబివిపి నగర కార్యదర్శి శ్రీశైలం, నాయకులు శ్రీనునాయక్, రాఘవేందర్, శ్రీకాంత్, పవన్, శివ, నాగరాజు, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్** : పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరుతూ ఏబివిపి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముట్టడిలో భాగంగా విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జిని నిరసిస్తూ గురువారం కడ్తాల మండల కేంద్రంలో ఏబివిపి నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి కళాశాలలు బంద్ చేశారు. విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తావద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. భాగ్ కన్వీనర్ దోనాదుల మహేశ్, భగీరథ్, నాయకులు పాల్గొన్నారు.



కడ్తాల్‌లో..

## లోవోల్టేజీ సమస్య పరిష్కరించాలని వినతి



మండల పరిధిలోని మక్తమాదారం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో లోవోల్టేజి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఈమేరకు అదనపు ట్రాన్స్‌ఫార్మ ర్‌ను మంజూరు చేయాలని కోరుతూ గురువారం ఆమన గల్లు విద్యుత్ శాఖ ఏడిఈ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం నాయకులు యాదగిరి, బాల్‌రాజ్, రామచందర్ పాల్గొన్నారు. - (కడ్తాల్)

### ‘ప్రతి ఇంట్లో నాలుగు మొక్కలు నాటాలి’

ప్రతి ఇంట్లో 4 మొక్కలు నాటాలని సర్పంచ్ మారోజు కళమ్మ, ఉపసర్పంచ్ కె.బాష కోరారు. గురువారం మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. అడవులు తగ్గడంతోనే వానలు కురవడం లేదని ఆవేదన చెందారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులున్నారు. - యాచారం



# కోరంలేక సమావేశం వాయిదా

- నిధులివ్వకుండా సమావేశాలెందుకు..?
- ‘పట్నం’ మండల సమావేశాన్ని బహిష్కరించిన బీజేపీ, కాంగ్రెస్ సభ్యులు

**ఇబ్రహీంపట్నం :** ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదంటూ గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బీజేపీ, కాంగ్రెస్ సభ్యులు బహిష్కరించారు. దీంతో కోరంలేక సమావేశం వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభంకాగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొత్త అశోక్‌గౌడ్ ముందుగా నిధుల ప్రస్తావన చేయడంతో సభ్యులు డి.వెంకట్రామిరెడ్డి, గౌని ఆండాలు, చీమల ప్రేమలత, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ జహంగీర్‌ఖాన్‌లు ఏకీభవించి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.


సమావేశాన్ని బహిష్కరించి నినాదాలు చేస్తున్న ఎంపీటీసీలు, సర్పంచులు

అనంతరం అశోక్‌గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ మూడేళ్లు దాటినా ప్రజలు ఆశించినమేర పనులు చేయలేకపోయామన్నారు. కనీసం డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా మంజూరు చేయలేకపోయారని అన్నారు. గ్రామజ్యోతి లో ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి పంపినా ఇంతవరకు పట్టించుకోలేదని వాపోయారు. మండల సమావేశాలకు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు రావడంలేదనీ, తమ గోడు ఎవరికి చెప్పుకోవాలంటూ ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వాల్లో స్థానిక సంస్థలకు కొంత మేరకైనా నిధులు ఇచ్చేవారనీ, ప్రస్తుత ప్రభుత్వం స్థానిక సంస్థలను చులకనగా చూస్తతందని జడ్పీటీసీ పొట్టి అయిలయ్య అన్నారు. సర్పంచుల సంఘం రాష్ట్ర నాయకురాలు పోరెడ్డి సుమతి అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు సీవరేజీ నిధులు రూ. 570 కోట్లు రావాల్సి ఉండగా కేవలం రూ. 39 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు.

పంచాయతీల్లో పనులు చేయకపోవడం వల్ల ప్రజలు నిలదీస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వీరి వెంట రాయపోల్, కప్పాడు, మంగల్‌పల్లి సర్పంచులు పాశం అశోక్‌గౌడ్, బూడిద కరుణశ్రీ, కీల్‌కత్తి అశోక్‌గౌడ్ ఉన్నారు.


యాచారంలో తరగతులను బహిష్కరించిన విద్యార్థులు

## తరగతులు బహిష్కరించిన ఏబీవీపీ

**యాచారం :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏబీవీపీ విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు ఐల్లేష్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా లెక్చరర్‌లను నియమించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వసతులు లేక బాలబాలికలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రంధాలయం, ల్యాబ్ వసతి అంతంత మాత్రమేనని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పలువురు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నంలో...

**ఇబ్రహీంపట్నం :** విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బూర దిలీప్‌గౌడ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ. 1700 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలనీ, రాష్ట్రంలో ఉన్న 30 యాక్ట్‌ను ఎత్తివేయాలనీ, అవినీతిమయమైన టీఎస్‌ఎస్‌సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పి.శాంతికుమార్, గొరిగె బీరప్ప, గునుకుల మల్లేష్, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా హాస్టల్ డీపీవో ఆకస్మిక తనిఖీ


భోజనాన్ని పరిశీలిస్తున్న డీపీవో పద్మజ

**మంచాల :** జిల్లా పంచాయతీ అధికారి పద్మజారాణి గురువారం మంచాల మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టోర్ రూంలో స్టాకు వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీపీవో పద్మజ విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టల్‌ను సందర్శించడం జరిగిందని తెలిపారు.

## ‘పాత పింఛన్‌ను పునరుద్ధరించాలి’

**యాచారం :** రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్‌ను పునరుద్ధరించాలని టీఎస్‌టీయూఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు అచ్చన్న మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో సెప్టెంబర్ ఒకటి 2004వ సంవత్సరంలో నియమితులైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కంట్రీబ్యూషన్ పెన్షన్ పథకాన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నట్లుగా ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ కనీసం 10 వేల రూపాయలు తగ్గకుండా పెన్షన్ వచ్చేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపట్టక తప్పదని ఆయన హెచ్చరించారు.

# 10 రోజుల్లో రుణాలు అందిస్తాం

### ఇండియన్‌బ్యాంక్ జోనల్ మేనేజర్ మనోహర్

**యాచారం :** రైతులు కోరిన పది రోజుల్లో పంట రుణాలందిస్తామని ఇండియన్ బ్యాంకు హైదరాబాద్ జోనల్ మేనేజర్ ఆర్.మనోహర్ తెలిపారు. గురువారం ఆయన యాచారం మండలం మేడిపల్లిలో ఇండియన్ బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పంట పెట్టుబడుల కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఖాతాదారులు బీమా కంపెనీలను సంప్రదించి ఇల్లు, పశువులు, వాహనాలకు బీమా చేసుకోవాలని కోరారు. బంగారు ఆభరణాలపై రైతులు కోరిన వెంటనే రుణాలందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శర్మ మాట్లాడుతూ బ్రాంచిని మరింత అభివృద్ధిలోకి తెస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీవో కె.ఉష, వ్యవసాయాధికారి జి.ఎస్.సందీప్‌కుమార్, బ్రాంచి మేనేజర్ కె.కృష్ణకుమారి, మేడిపల్లి, తాడిపర్తి, తక్కళ్లపల్లి సర్పంచులు పాశ్య బాష, బి.నారాయణరెడ్డి, భవాని, ఎంపీటీసీలు గడల మాధవి, నాయకులు గడల మల్లేష్, లచ్చిరెడ్డి, బోడకృష్ణ, కె.రంగారెడ్డి, కలకొండ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మనోహర్

## ‘పట్నం’లో మోస్తరు వర్షం

**ఆదిభట్ల :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలో గురువారం ఓ మోస్తరు వర్షం కురిసింది. మూడు గంటల నుంచి మొదలైన చినుకులు సాయంత్రం వరకు కురిసింది. దీంతో కొన్ని రోజులుగా వర్షంలేక పంటలు వాడిపోతుండటంతో దిగులు చెందిన రైతులు గురువారం కురిసిన వర్షానికి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద మెత్తంలో వేసిన మెట్ట పంటలు ఎండిపోతున్న దశలో ఈ వర్షం వాటికి జీవం పోసినట్లయింది.


‘పట్నం’లో కురుస్తున్న వర్షం

## సమస్యల పరిష్కారానికి కృషి

### సర్పంచ్ అయిలమ్మ


కాగజ్‌ఘట్‌లో అంతర్గత రోడ్ల మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ అయిలమ్మ

**మంచాల :** గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆగాపల్లి సర్పంచ్ గోసుల అయిలమ్మ చెప్పారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆగాపల్లి, కాగజ్‌ఘట్‌లో గురువారం పారిశుధ్య, అంతర్గత రోడ్ల మరమ్మతు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణానికి నిధులు సాధిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు వంగాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనలో ఎస్టీయూ పోరాటం


ఎస్టీయూ 70 వసంతల కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

**మంచాల :** ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ఏడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఎస్టీయూ అని ఆ సంఘం మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు రావుల కుమార్, రాజమల్లేష్ అన్నారు. ఎస్టీయూ 70 వసంతాల వేడుకలకు సంబంధించిన కరపత్రాలను మంచాల మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నేతలు విక్రమ్‌కుమార్, వెంకటేష్, రాజు, అంభిక తదితరులు పాల్గొన్నారు.

### మాతాపితరుల ఆశ్రమానికి ఆర్థిక సహాయం

**ఇబ్రహీంపట్నం :** ‘పట్నం’లోని మాతాపితరుల సేవా సదన్‌కు లయన్స్ క్లబ్ సీతాపల్‌మండి జోన్ చైర్మన్ టి.సూర్యసతీష్ తల్లి శోభారాణి జ్ఞాపకార్థం గురువారం రూ. 50 వేల చెక్కును ఆశ్రమం వర్కింగ్ ప్రెసిడెంట్ రాంరెడ్డికి అందజేశారు. ‘పట్నం’ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జగదీశ్వర్, రమేష్‌రాజు, మహేష్‌గౌడ్, నెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ‘పట్నం’లో ఆధార్ మేళా

**ఇబ్రహీంపట్నం :** ‘పట్నం’లో గురువారం ఆధార్ మేళా నిర్వహించారు. ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, ఎంఈవో కె.వెంకట్‌రెడ్డి, పశు సంవర్థకశాఖ సహాయ సంచాలకులు డా. పోల్ అనీల్‌కుమార్ మేళాను ప్రారంబించారు. ఆధార్‌లో తప్పులుంటే సరిచేయడంతోపాటు ఆధార్ కార్డులేని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. కార్యక్రమంలో మీ సేవా నిర్వాహకులు పాతూరి పవిత్ర, ఎల్.అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎక్సైజ్ కార్యాలయం పరిశీలన


ఎక్సైజ్ సూపరింటెండెంట్ జనార్ధన్‌రెడ్డి

**చేవెళ్ల రూరల్ :** గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. గురువారం చేవెళ్ల ఎక్సైజ్ కార్యాలయంను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ఎక్కడ కూడా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్కడైనా సారా, గుడుంబా అమ్మితే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో చేవెళ్ల సీఐ. రాకేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 'గ్రామజ్యోతి ప్రణాళిక సిద్ధం చేయాలి'


సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం:** గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గ్రామజ్యోతి ప్రణాళిక అమలుకు నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిదంగా ఉందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తమ సీల్దార్లు, ఎంపీడీవోలు, ఉపాధి హామీ , హౌజింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామజ్యోతి ప్రణాళికలో పేర్కొన్న మేరకు 20 కోట్ల నిధుల మేరకు అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి అన్ని గ్రామాల్లో స్మశాన వాటికలకు, డంపింగ్ యార్డులకు వెంటనే స్థలాలు గుర్తించాలని సూచించారు. మూడెకరాలకుపైగా ఉన్న స్మశాన వాటికలను మొదటి దశలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. అవసరమున్నచోట కొత్త గ్రామ పంచాయతీ భవనాలు, డ్వాక్రా భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, దళిత బస్తీల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వనున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో 1400 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థలాల ఎంపిక కొలిక్కి వచ్చిందని త్వరలోనే పనులు మొదలు పెట్టాలని ఆదికారులకు సూచించారు. పాఠశాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీడీ వెంకట్రామిరెడ్డి, హౌజింగ్ పీడీ బలరాం, తహసీల్దార్లు వెంకట్‌రెడ్డి ,సుచరిత, విజయ, ఎంపీడీవోలు అనిల్‌కుమార్, ఉష, నాగమణి, పాల్గొన్నారు.

### 'పార్లమెంట్ సమావేశాల్లో..
## వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'




(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్. సత్యం మాదిగ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితులకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ చేయడం అనివార్యమని చెప్పారు. ఎమ్మార్పీఎస్ గత 23 సంవత్సరాలుగా దళితులందరికి సమన్యాయం జరగాలని ధర్నాలు, పాదయాత్రలు, నిరాహార దీక్షలు చేయడం జరిగిందని చెప్పారు. వర్గీకరణకై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపిందని చెప్పారు. ఇప్పటి వరకు అన్ని పార్టీలతో అఖిలపక్షం బృందాన్ని ముఖ్యమంత్రి నాయకత్వంలో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రధాన మంత్రిని కలవాలని డిమాండ్ చేస్తూ గత నెల 20నుంచి ఈనెల 7 వరకు నిరాహార దీక్షలు చేయటం జరిగిందని చెప్పారు. ఈనెల 8న అన్ని మండలాల్లో ధర్నాలు నిర్వహించి స్థానిక తహసీల్దార్లుకు వినతి పత్రాలు సమర్పించినట్లు చెప్పారు.

# పిల్లల్లో బలహీనత

- 6 నెలల నుంచి 6ఏళ్లలోపు పిల్లలపై అధ్యయనం
- 61.43శాతం మంది తక్కువ బరువు
- పౌష్టికాహారలోపమే ప్రధాన కారణం
- 20.85శాతం పిల్లల్లో అతి బలహీనత
- చేవెళ్ల పరిధిలో 68.63శాతం పిల్లలకు..
- ఇబ్రహీంపట్నంలో పిల్లల ఆరోగ్యం భేష్

**(ఆంధ్రజ్యోతి,రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. పౌష్టికాహారం, ఇతర ఆరోగ్య కారణాల వల్ల జిల్లాలో సగం మందికిపైగా పిల్లలు బలహీనంగా ఉన్నట్లు అధ్యాయనంలో తేలింది. ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసుగల పిల్లల బరువును ఇటీవల పరిశీలించగా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు రకాల కారణాల వల్ల సాధారణం కంటే 61.43శాతం మంది పిల్లలు బరువు తక్కువగా ఉన్నట్లు తేలింది. పౌష్టికాహారమే కాకుండా ఆరోగ్యపరమైన సమస్యలతో అనేక మంది పిల్లలు బరువు తగ్గుతున్నట్లు తెలిసింది. మాత, శిశు సంరక్షణ కోసం సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసీడీఎస్) ద్వారా జిల్లాలోని 27 మండలాల్లో ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద మొత్తం 1600 అంగన్‌వాడీ కేంద్రాలు జిల్లాలో పనిచేస్తున్నాయి. ఇందులో 1368 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు కాగా 232 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు, గర్భిణులకు, పాలిచ్చు తల్లులకు అనుబంధ పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు. రేఫరల్ సర్వీసులు. ఆహార ఆరోగ్య విద్య సేవలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా చిన్న పిల్లల ఆరోగ్యం పర్యవేక్షణ ప్రతి నెలా వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా తరుచూ పిల్లల బరువును తూచి వారి పెరుగుదల పర్యవేక్షిస్తారు. పిల్లలకు పోషణ సలహాలు ఇవ్వడం, టీకాలు ఇవ్వడం చేస్తారు. ఇటీవల అధికారులు జిల్లా వ్యాప్తంగా ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు ఉన్న 1,44,046 మంది పిల్లలకు సంబంధించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి బరువు పరిశీలించారు. వీరిలో కేవలం 38.57శాతం మంది మాత్రమే సాధారణ, అంత కంటే ఎక్కువ బరువు ఉన్నట్లు తేలింది. ఇందులో బాలురు 37.12శాతం సాధారణ బరువు ఉండగా 40.07శాతం బాలికలు సాధారణ బరువు ఉన్నారు. అలాగే సాధారణం కంటే కొంచెం తక్కువగా 16.58శాతం మంది పిల్లలు ఉన్నారు. ఇందులో బాలురు 17.31శాతం , బాలికలు 15.82శాతం తక్కువ ఉన్నారు. ఇక అతి తక్కువ బరువు ఉన్న పిల్లలు 20.85శాతం మంది ఉన్నారు. ఇందులో 23.08శాతం బాలురు. 23.97శాతం బాలికలు ఉన్నారు. మొత్తం మీద పౌష్టికాహారలోపం వల్ల సాధారణం కంటే 61.43 శాతంమంది పిల్లలు అతి తక్కువ బరువు ఉన్నట్లు తేలింది. అలాగే పౌష్టికాహారం లోపం కారణంగా కాకుండా ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా బలహీనంగా ఉన్నావారు 24శాతం మంది ఉన్నారు. ఇందులో 22.49శాతం బాలురు. 25.57శాతం బాలికలు ఉన్నారు.

### చేవెళ్లలో అతి తక్కువ

జిల్లాలోని ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో సర్వేనిర్వహించగా ఇందులో చేవెళ్ల ప్రాజెక్టు పరిధిలో పిల్లల ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో 18,255 మంది పిల్లలు ఉండగా ఇందులో కేవలం 8.6శాతం మంది పిల్లలు మాత్రమే సాధారణ బరువు ఉన్నట్లు తేలింది. సాధారణ బరువు కంటే కొద్దిగా తక్కువగా 10.25శాతం మంది పిల్లలు ఉన్నారు. మిగతా వారంతా కూడా బలహీనంగా ఉన్నారు. ఇక్కడ అత్యధికంగా 68.63శాతం మంది పిల్లలు అతి తక్కువ బరువు ఉన్నట్లు తేలింది.

దాదాపు వీరంతా బాలికలే కావడం గమనార్హం. ఇక ఆమన్‌గల్లు ప్రాజెక్టు పరిధిలో ఆరోగ్యపరమైన కారణాలతో సుమారు 48.26శాతం మంది పిల్లలు బలహీనతగా ఉన్నారు. అంటే . దాదాపు సగం మంది పిల్లలు పౌష్టికాహారం కాకుండా ఆరోగ్యపరమైన సమస్యలు అంటే వ్యాధులు, రోగాల కారణంగా అతి బలహీనంగా ఉన్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉంటే ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు పరిధిలో పిల్లల ఆరోగ్య పరిస్థితి బాగున్నట్లు తేలింది. ఇక్కడ 63.39శాతం మంది పిల్లలు సాధారణ బరువు ఉన్నారు. సాధారణ కంటే కొంచెంత తక్కువగా 19.29శాతం మంది ఉన్నారు. కేవలం 6.17శాతం మంది పిల్లలు మాత్రమే అతి బలహీనంగా ఉన్నారు.

# 16 నుంచి మేడ్చల్ స్కూల్ గేమ్స్

***46 క్రీడాంశాల్లో పోటీలు ● అండర్ 14, 17 పిల్లలకు అవకాశం ● నెల రోజుల పాటు క్రీడలు***

**(రంగారెడ్డి అర్బన్) :** ఈనెల 16వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ స్టేడియాల్లో 46 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ సీకే సత్యనారాయణ తెలిపారు. దీనికి సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు వివరించారు. అండర్-14, 17 సంవత్సరాల బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉదయం 9 గంటలకు పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. వివరాల కోసం 9505770867 సంప్రదించాలని కోరారు.

| తేదీ | క్రీడాంశం | వేదిక |
|---|---|---|
| ఆగస్టు 16 | జూడో, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 17 | హ్యాండ్‌బాల్, | ఎన్ఎస్ఎస్‌కే హైస్కూల్, ఫిరోజ్‌గూడ |
| ఆగస్టు 17 | టెన్నిస్‌కాయిట్ | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 18 | సైక్లింగ్‌రగ్బీ | సంఘీస్కూల్, సంఘీనగర్ |
| ఆగస్టు 18 | రగ్బీ | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 19 | రైఫిల్ షూటింగ్, | జీఎఫ్‌జీ ట్రైనింగ్ సెంటర్, తిర్మలగిరి |
| ఆగస్టు 19 | స్క్వాష్ | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 21 | కిక్‌బాక్సింగ్, రోప్‌స్కిప్పింగ్, కరాటే | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 21 | యోగా | సిద్దార్థ పబ్లిక్‌స్కూల్, బోడుప్పల్ |
| ఆగస్టు 22 | బాక్సింగ్, స్పై. మారల్ ఆర్ట్స్ | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 22 | వెయిట్ లిఫ్టింగ్ | లాలాగూడ గ్రౌండ్స్, లాలపేట |
| ఆగస్టు 23 | చెస్ | జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ |
| ఆగస్టు 23 | నెట్‌బాల్ | జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శామీర్‌పేట |
| ఆగస్టు 23 | టెన్నిస్ వాలీబాల్ | జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కుషాయిగూడ |
| ఆగస్టు 24 | టగ్-ఆఫ్-వార్, సాఫ్ట్ టెన్నిస్ | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 26 | సిల్‌బామ్, జీత్‌కున్‌డో, టైక్వాండో | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 28 | క్యారమ్స్, టెన్నిస్ బాల్ క్రికెట్, టగ్గమార్షల్‌ఆర్ట్స్ | సరూర్‌నగర్ స్టేడియం |
| ఆగస్టు 28 | బాస్కెట్‌బాల్ | సిల్వర్ వోక్స్ స్కూల్, బాచుపల్లి |
| ఆగస్టు 29 | లాన్‌టెన్నిస్ | డీఆర్ఎస్ గ్రౌండ్, థామస్ స్కూల్, నేరేడ్‌మెట్ |
| ఆగస్టు 29 | త్రోబాల్ | జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కుషాయిగూడ |
| ఆగస్టు 30 | ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, | సేపక్ టక్ర తెలంగాణ స్పోర్ట్స్‌స్కూల్ హాకీంపేట్ |
| ఆగస్టు 31 | హాకీ | ప్రబోధనంద హైస్కూల్, ఘట్‌కేసర్ |
| సెప్టెంబర్ 1 | బీచ్‌వాలీబాల్, టంగ్‌సూ-డో, టెక్వింగ్ | జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ |
| సెప్టెంబర్ 6 | కుస్తీపోటీలు | గచ్చిబౌలి స్టేడియం |
| సెప్టెంబర్ 7 | సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ | ప్రభుత్వ పాఠశాల మౌలాలి |

### సమస్యలు పరిష్కరించాలని
## టాటా సంస్థల ఎదుట ధర్నా

**ఆదిభట్ల:** రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల టాటా సంస్థలలో పని చేసే ఉద్యోగులు గురువారం విధులను బహిష్కరించి సంస్థ ముందు ధర్నాకు దిగారు. వివరాలలోకి ఇబ్రహీంపట్నం మండలం ఆదిభటలోని టాటా సంస్థలైన అడ్వాన్స్ సిస్టం టాటా లాకిన్ మాటిన్ టాటా ఏ రో స్పేస్ సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు పని గంటలు అధికంగా చేయిస్తూ సరైన జీతం ఇవ్వటం లేదని యాజమాన్యం అనేక రకాలుగా వేధింపులకు గురిచేస్తుందని వివిధ విభాగాలలో పనిచేస్తున్న దాదాపుగా ఐదొందల మంది ఉద్యోగులు టాటా ఏ రో స్పేస్ సంస్థ ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.కారిత్మకులపై వేదింపులు చేస్తున్న యాజమాన్యం తీరును నల్ల జండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం తమ డిమాండ్లను పరిష్కరించాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రాజ్ కుమార్,సదానంద్,అనీల్ కుమార్,చేతన్ తదితరులు పాల్గొన్నారు. కాగా టాటా సంస్థ ముందు మందల సంఖ్యలో ఉద్యోగులు ఒక్క సారిగా ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ ఆదిభట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవింద రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మోహరించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన కార్మికులు డిమాండ్లు పరిష్కరించే వరకు విధుల్లోకి చేరేది లేదని తెలిపారు.

## నేడు స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**కందుకూరు** : నేడు కందుకూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆ క్లబ్ మండల శాఖ అధ్యక్షుడు సురసాని వెంకట్‌రంగారెడ్డి కోరారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మండలకేంద్రంలోని భూలక్ష్మి మెమోరియల్ ఆస్పత్రి ఆవరణలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి క్లబ్ సభ్యులతోపాటు యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కళాశాలల బంద్ విజయవంతం



తుక్కుగూడలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు


కందుకూరులో నిరసన తెలుపుతున్న విద్యార్థులు


శంషాబాద్‌లో..

**మహేశ్వరం** : విద్యార్థుల ప్రాణత్యాగాలు, ఉద్యమాల ఫలితంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో అదే విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందని ఏబీవీపీ మహేశ్వరం మండల బాగ్ కన్వీనర్ కందాడి శ్రీరాం అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికై గురువారం మండలంలోని కళాశాలలను బంద్ చేయించారు. అనంతరం మండలంలోని తుక్కుగూడలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ రూ.1700కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనుమతులు లేని కళాశాలలను సీజ్ చేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎస్ పీఎస్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్, కిరణ్, భాస్కర్, సునిత, రాజు, పవన్, శ్రీనివాస్, లింగం, శ్రీధర్, శ్రీకాంత్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

### కందుకూరులో..

**కందుకూరు** : ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కందుకూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. గురువారం ఆ సంఘం మండల శాఖ నాయకుడు రవికిషోర్ ఆధ్వర్యంలో ప్ర భుత్వ జూనియర్ కళాశాల నుంచి మండలకేంద్రానికి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఊటు మహేందర్ మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. విద్యార్థులకు 1700వేల కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పెండింగ్‌లో ఉన్న వాటిని మంజూరుచేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు కాలయాపన చే స్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిలదీసిన ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులపై లాఠీచార్జి చేయడం అమానుషమని అన్నారు. అనంతరం శ్రీశైలం జాతీయరహదారిపై ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు విక్రమ్, దినేష్, అరవింద్, పవన్, కళ్యాణ్, వినోద్, నరేందర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్‌లో...

**శంషాబాద్** : మండలకేంద్రం శంషాబాద్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కలెక్టరేట్ ఎదుట బుధవారం జరిగిన ఏబీవీపీ విద్యార్థుల అక్రమ అరెస్టులు, లాఠీచార్జీని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఏబీవీపీ జిల్లా శాఖ ప్రముఖ్ సీ.మహేందర్ తెలిపారు. శంషాబాద్‌లోని వివిధ కళాశాలల విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు ఎదుట సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. అరెస్టులు, లాఠీచార్జీలకు ఏబీవీపీ విద్యార్థులు ఎన్నటికీ భయపడరన్న విషయం ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలన్నారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మూల్యా, అంబిక, విధూష, హరీష్, పవన్, కేశవ్, రమేష్, శ్రీశాంత్, పవన్, ప్రవళిక, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన ఏబీవీపీ నాయకులు

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు


ధ్రువపత్రాన్ని ఇస్తున్న తహసీల్దార్

**కందుకూరు** : గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముచ్చర్ల సర్పంచ్ కాస నర్సింహ్మా కోరారు. గురువారం తహసీల్దార్ పి.క్రిష్ణకుమార్ ఆధ్వర్యంలో మండలపరిధిలోని ముచ్చర్ల, సార్లరావులపల్లి, దాసర్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూసదస్సుల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ రోజు మూడు గ్రామాల్లో 9అర్జీలు వచ్చాయన్నారు. అందులో విరాసత్ సమస్యను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.జయ్యమ్మజంగయ్య, ఎంపీటీసీ మాలెగూడెం నర్సింహ్మా, టి.ఇందిరదేవేందర్, ఆర్ఐ జంగయ్య, విఆర్‌వోలు రామస్వామి, గణేష్, సుధాకర్, పాండు పాల్గొన్నారు.

### ప్రతి గ్రామపంచాయతీలో సదస్సులు నిర్వహించాలి

భూముల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి గ్రామపంచాయితీలో నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు ఎస్. వెంకట్‌రాంరెడ్డి డిమాండ్ చేశారు. గురవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులను నిర్వహించడం వలన ఉపయోగం లేదన్నారు. రెవెన్యూ గ్రామం కానందున ఈరోజు సాయిరెడ్డిగూడ గ్రామపంచాయతీలో నిర్వహించలేదన్నారు. ఆ గ్రామంలో రెవెన్యూ సదస్సుపై రైతులకు ఎలాంటి సమాచారం లేదన్నారు.

# 'విమోచన దినాన్ని అధికారికంగా ప్రకటించాలి'


మాట్లాడుతున్న బొక్క నర్సింహారెడ్డి

**కందుకూరు** : రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలనను తలపించేలా టీఆర్ఎస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి ఆరోపించారు. గురువారం ఆపార్టీ మండల శాఖ అధ్యక్షుడు సాధ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఉద్యమంలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని అప్పటి ప్రభుత్వంపై ఉద్యమించిన ఆయన అధికారంలోకి వచ్చాక ఎందుకు నిర్వహించడం లేదన్నారు. కేవలం ముస్లిం ఓట్ల కోసం భయపడి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలనను తలపించేలా కాకుండా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి ప్రభుత్వం పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా అధికారి ప్రతినిధి ఎం.అంజయ్య, మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఎన్.నర్సింహ్మారెడ్డి, బీజేవైం జిల్లా ఉపాధ్యక్షుడు సామ సురేందర్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి కళ్ళెం సుధాకర్‌రెడ్డి, కె.బాల్‌రాజ్, సోమరాజు వెంకటేష్, ఎ.శ్రీనివాస్‌జీ, పి.కుమార్, నర్సింహ్మా పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో వైభవంగా బోనాలు


బోనం ఎత్తుకున్న తీగల అనితారెడ్డి

**కందుకూరు** : మండలపరిధిలోని పలు గ్రామాల్లో అత్యంతవైభవంగా బోనాల ఉత్సవాలను జరుపుకున్నారు. గురువారం కందుకూరు, కొత్తూరు, నేదునూరు, మాన్యగూడ, ముచ్చర్ల గ్రామాల్లో మైసమ్మ, పోచమ్మ దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలను ర్యాలీగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యంతో సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మన్నె జయేందర్, పి.యాదిరెడ్డి, కర్నాటి ప్రమీళ, కాస నర్సింహ్మా, సరికొండ పాండు, ఉన్ని వెంకటయ్య, మాలెగూడెం నర్సింహ్మా, బండి లక్ష్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు కొత్తూరులో కొత్త మనోహర్‌రెడ్డి, కందుకూరులో తీగల అనితారెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా కొత్తూరులో మూడు రోజులుగా నిర్వహించిన బొడ్రాయి ఉత్సవాలు గురువారం ముగిశాయి.

# శంషాబాద్‌లో వర్షం

శంషాబాద్ : మండలకేంద్రం శంషాబాద్‌లో గురువారం సాయంత్రం భారీవర్షం కురిసింది. వర్షానికి లోట్టుప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఆర్టీసీ బస్టాండులోకి వర్షం నీరు నిలవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శంషాబాద్- రాళ్లగూడ రోడ్డులో వర్షానికి డ్రైనేజీ నీరు పొంగిపొర్లడంతో ఈ ప్రాంతమంతా దుర్గంధమయమైంది. బస్టాండు నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధానరోడ్డులో ఉన్న రైల్వే వంతెన కింద వర్షంనీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.


జలమయమైన బస్టాండ్

# 'పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలి'



ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

**మహేశ్వరం** : పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ గురువారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని అమలుచేయడం వల్ల అనేకమంది ఉపాధ్యాయుల కుటుంబాల భద్రత ఆగమ్యగోచరంగా తయారైందన్నారు. సెప్టెంబర్ 1 ని విద్రోహ దినంగా ప్రకటించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుధాకర్, దాస్, యాదయ్య, శ్రీనువాస్, లక్ష్మణ్‌రావు, నర్సింహ్మా, పాండు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తూర్:** కొత్తూర్, నందిగామ మండలాలలోని ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులకు 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను స్వయం ఉపాధి కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఈవోఆర్‌డీ సాధన గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తుదారులు కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, ఫోటోతో మీ సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లకు శంకుస్థాపన

**కొత్తూర్:** సిద్దాపూర్ గ్రామంలో గురువారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బాలయ్య, సర్పంచ్ ఎర్రొళ్ల నర్సమ్మ, గ్రామ కోఆర్డినేటర్ సౌజన్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ముఖాముఖి



## ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

**డి.రంగయ్య, సర్పంచ్, నాగులపల్లి**

**షాద్‌నగర్ రూరల్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి నిధులను విడుదల చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తోంది. అవి ఏవిధంగా అమలు జరుగుతున్నాయనే విషయాలపై ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి సర్పంచ్ రంగయ్యతో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

**ప్ర:** సంపూర్ణ పారిశుధ్యం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

**జ:** అధికారుల సహకారంతో సంపూర్ణ పారిశుధ్యానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు కూడా సహకరించి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నారు.

**ప్ర:** సీసీ రోడ్ల నిర్మాణం ఎన్ని మీటర్లు నిర్మించారు?

**జ:** రెండు గ్రామాల్లో సుమారు 300 మీటర్ల వరకు నిర్మించాం.

**ప్ర:** గ్రామాన్ని టీసీపార్డ్ దత్తత తీసుకుంది. ఏమైనా నిధులు మంజూరు చేశారా?

**జ:** టీసిపార్డ్ నాగులపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని మూడు పర్యాయాలు గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించింది. అభివృద్ధికి ఏ విధంగా సహకరించాలనే విషయాలపై ప్రజలను చైతన్యం చేశాం.

## 'వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం'

**షాద్‌నగర్‌టౌన్:** వర్షాకాలం వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ దినేష్‌కుమార్ ధన్వంతరి గ్రామీణ వైద్యులకు సూచించారు. గ్రామీణ వైద్యుల సంఘం నెలసరి సమావేశాన్ని గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, వెంకటేష్‌గౌడ్, తిరుపతియాదవ్, జనార్థన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో దోమలు, ఈగల బెడద ఎక్కువైందని గ్రామస్థులు సర్పంచ్ గండ్ర లక్ష్మమ్మకు ఫిర్యాదు చేయడంతో ఆమె స్పందించారు. గురువారం గ్రామంలో చెత్తా, చెదారాన్ని జేసీబీతో తొలగించి, ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తీసివేశారు. **- కేశంపేట**



# 'విద్యార్థులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి'

● ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



విద్యార్థికి అల్బెండజోల్ మాత్రను వేస్తున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్ టౌన్:** విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సూచించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నులి పురుగులు కడుపులో ఏర్పడతాయని వాటి నివారణ కోసం ఈ మందును వాడాలని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జిల్లెల్ల వెంకట్‌రెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ దినేష్‌కుమార్, పీహెచ్‌సీ డా.జయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు, పాఠశాల హెచ్‌ఎం ఝాన్సీలక్ష్మి,పాల్గొన్నారు.

**కొత్తూర్‌లో..**

**కొత్తూర్:** జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గురువారం జరుపుకున్నారు. విద్యార్థులకు నులిపురుగుల మందుల పంపిణీ చేశారు. కొత్తూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశుభ్రతపై పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ఎంపీటీసీ బి. దేవేందర్‌యాదవ్, సర్పంచులు జనిగె జగన్, ఎమ్మె సత్యనారాయణ పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించాలి

● జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు



వసతిగృహాన్ని పరిశీలిస్తున్న జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు

**కేశంపేట:** ప్రభుత్వం గురుకులాలకు ఇచ్చిన ప్రాధాన్యత సంక్షేమ వసతి గృహాలకు ఇవ్వడం లేదని, సంక్షేమ వసతిగృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కేశంపేట జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని కొత్తపేట సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహంలో 8 గదులు కురుస్తుండడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కురిస్తే విద్యార్థులు ఎలా నిద్రిస్తున్నారని వార్డెన్ శ్రీనివాస్‌ను అడిగారు. ఇలా ఉంటే విద్యార్థుల చదువుకు కూడా ఆటంకం కలుగుతుందన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా మరమ్మతులు లేక ఉపయోగంలో లేవని వార్డెన్ జడ్పీటీసీ దృష్టికి తీసుకువచ్చారు. ఓవర్‌హెడ్ ట్యాంకు పగిలిపోయినా పట్టించుకోవడం లేదని తెలిపారు. సాంఘీక సంక్షేమ వసతిగృహాల సమస్యలను జడ్పీ సమావేశంలో చర్చించి మరమ్మతులకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆయన వివరించారు.

## కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

● ఎస్ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం




దిష్టిబొమ్మతో ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన

**షాద్‌నగర్‌అర్బన్:** హైద్రాబాద్ నాగోల్‌లోని నారాయణ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు కారకులైన కళాశాల యాజమాన్యంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా స్థానిక చౌరస్తాలో గురువారం నారాయణ కళాశాల యాజమాన్యం దిష్టిబొమ్మను దహనం చేశారు. నారాయణ, శ్రీచైతన్య కళాశాలలకు ఇంటర్‌బోర్డు కమిషనర్, కార్యదర్శిలు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యం మానసిక వేదనను తట్టుకోలేకనే శ్రావ్య అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, సుమన్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



దాతలు అందజేసిన పుస్తకాలతో విద్యార్థులు

## పాఠశాలలకు దాతల సహకారం

**కొందుర్గు:** బాలికల ప్రాథమికోన్నత పాఠశాల, దళితవాడ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం పాఠ్యపుస్తకాలను దాతలు అందజేశారు. అలాగే అంగన్‌వాడీ విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సుధాకర్‌గౌడ్, తొండపల్లి సోమలింగం 1, 2 తరగతుల ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను ఇవ్వగా వాటిని గురువారం ఆయా కార్యక్రమాల్లో విద్యార్థులకు తహసీల్దార్ ప్రమీలరాణి, ఎంపీడీవో యాదయ్య, ఎంఈవో కిష్టారెడ్డి పంపిణీ చేశారు. అలాగే విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నర్సింలుగౌడ్ 3వేల విలువైన టీఎల్‌ఎం మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. జీయూపీఎస్ దళితవాడ పాఠశాలలో ముగ్గురు విద్యావాలంటీర్లను ఏర్పాటు చేసి వారికి స్కాన్ పరిశ్రమ యాజమాన్యం, టీఆర్ఎస్ నాయకుడు రాజేష్‌పటేల్, కాంట్రాక్టర్ నిరంజన్ ఈ సంవత్సరం వేతనాలు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ చందునాయక్, స్కాన్ పరిశ్రమ డైరెక్టర్ చిరంజీబ్‌దాస్, కాంట్రాక్టర్ నిరంజన్‌దాస్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## 'భూరికార్డుల్లో పొరపాట్లను సరిచేయాలి'



మాట్లాడుతున్న ఆర్డీవో కృష్ణ

**కేశంపేట:** వెబ్‌ల్యాండ్ పహానీల్లో ఉన్న భూ వివరాలను ఖాస్రా, చెస్సాలలో చూసి భూరికార్డుల్లో ఉన్న పొరపాట్లను సరిచేయాలని షాద్‌నగర్ ఆర్డీవో కృష్ణ సూచించారు. కేశంపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వీఆర్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెబ్‌ల్యాండ్ పహానీల్లో ఉన్న భూవివరాలకు ఆర్వోఆర్‌లో ఉన్న వివరాలకు చాలా తేడా ఉందని, ఆ పొరపాట్లను గుర్తించి సరిచేయాలని సూచించారు. వాటికి ప్రత్యేకంగా రికార్డును తయారుచేయలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య, ఎంఆర్ఐ బాలవర్ధన్ పాల్గొన్నారు.ౌ

## ఉద్యమాలను అడ్డుకుంటే గద్దెదింపుతాం..

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శరత్‌కుమార్**




మాట్లాడుతున్న శరత్‌కుమార్

**షాద్‌నగర్ అర్బన్:** విద్యార్థుల సమస్యల పట్ల ఉద్యమాలు చేస్తున్న విద్యార్థి సంఘాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తే గద్దెదింపుతామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శరత్‌కుమార్ హెచ్చరించారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, కళాశాలల్లో ఖాళీగా ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం స్థానిక ఏబీవీపీ నాయకులు పలు కళాశాలలను మూయించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సురేష్, మల్లేష్, ప్రవీణ్, సాయి, రాము పాల్గొన్నారు.

## మట్టి గణపతినే.. పూజిద్దాం

● ఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్ సాయిప్రసాద్


**కొత్తూర్:** రాబోయే వినాయక చవితిని ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా కోఆర్డినేటర్ సాయిప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థులకు మట్టి వినాయకులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వయాన విద్యార్థులచే మట్టి ప్రతిమలను తయారు చేయించి, అందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీసీ ప్రాజెక్ట్ అధికారి సౌమ్య, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు విఠల్, పీడీ విజయ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎన్‌జీసీ అధికారులు, ఉపాధ్యాయులు



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

# జన గోదారి

## ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

**అన్నిదారులూ 'సాగర'ం వైపే..** ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

*- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్*



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం





తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీష్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

# మోదం.. ఖేదం

● రైతులకు శాపంగా మారుతున్న రైతుబజార్లు ● అక్కడ వ్యాపారులదే హవా..
● అన్నదాతలకే చోటు లేని వైనం ● ఇదీ.. జిల్లా కేంద్రంలోని రైతుబజార్ దుస్థితి

**కాంగ్రెస్ హయాంలో వికారాబాద్‌లో రైతు మార్కెట్ నిర్మాణం చేపట్టింది. కాని ప్రారంభానికి నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రారంభించినప్పటికీ వ్యాపారులు రాజ్యమేలుతున్నారు. రైతులకు చోటు లేకుండా ఆక్రమించుకుని దబాయిస్తున్నారు. రైతులు చేసేదేమీ లేక రోడ్లపైనే కూరగాయలను విక్రయిస్తున్నారు. రైతు బజార్ అన్నదాతలకు శాపంగా.. వ్యాపారులకు వరంగా మారింది.**

**అనంతగిరి:** వికారాబాద్ పట్టణంలో రైతులు రోడ్లపై కూరగాయలు అమ్ముకోవడంతో 2013 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రైతు బజార్ నిర్మాణాన్ని చేపట్టింది. రైతు బజార్ నిర్మాణం పూర్తి అయినప్పటికి రాజకీయ కారణాలు మూలంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బజార్‌ను ప్రారంభించలేదు. ఆ తరువాత ప్రభుత్వం, రాష్ట్రం మారిపోయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2015లో రైతు బజార్‌ను ప్రారంభించారు. రైతు బజార్‌ను ప్రారంభించినప్పటికి అధికారుల పర్యవేక్షణ చిత్త శుద్ధి లోపించడంతో రైతులు రైతు బజార్‌కు రాకుం డా పట్టణంలోని శుభాష్ నగర్‌లో రోడ్లపై అమ్ముకునేందుకు మొగ్గు చూపారు. అప్పట్లో వికారాబాద్ లో రైతు బజార్ ప్రారంభం అయినట్లు తెలియ పోవడంతో కోనుగోలు దారులు రైతు బజార్‌కు రాలేదు. మూడు సార్లు రైతు బజార్ మూత పడిన తరువాత అప్పటి సబ్‌కలెక్టర్ అళహ వర్షిణి ప్రత్యేక చొరవతో రోడ్లపై కూరగాయలు అమ్ముతున్న రైతులను బలవంతంగా రైతు బజార్‌కు తరలించారు. రైతులతో పాటు రోడ్లపై వ్యాపారులు కూరగాయలు అమ్మకాలు జరపకుండా ఉండేందుకు రైతుబజార్‌లో తాత్కాలికంగా వ్యాపారులు కూరగాయలు అమ్ముకునేందుకు అవకాశం కల్పించారు. ఇదే అదునుగా వ్యాపారులు అక్కడ పాతుకు పోయారు. ఏడాది పాటు వ్యాపారులు రైతుబజార్‌లో వ్యాపారం చేస్తూ వచ్చారు. రైతులు వ్యాపారుల కంటే తక్కువ దరకు కూరగాయలు అమ్మితే వారిపై వ్యాపారులు దాడులు చేసేవారు. దీంతో పరిస్థితిని చక్కబెట్టేందుకు మార్కెట్ కమిటీ నాలుగు నెలల క్రితం ఓ నిర్ణయం తీసుకుంది. రైతు బజార్ పక్క నే ఉన్న ఖాళీ స్థలంలో వ్యాపారులకు కమర్షియల్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు వ్యాపారులు కమర్షియల్ మార్కెట్‌లోకి తరలి వెళ్లారు. రైతు బజార్‌లో రైతులు అమ్మే కూరగాయలు చవకగా, తాజాగా ఉంటాయన్న అభిప్రాయంతో రైతు బజార్‌లో మాత్రమే కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరిచారు. దీంతో కూరగాయల వ్యాపారుల వ్యాపారం అంతంత మాత్రంగానే ఉండటంతో మళ్లీ రైతు బజార్‌లోనే వ్యాపారులు కూరగాయలు అమ్మడం ప్రారంభించారు. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. ప్రస్తుతం వ్యాపారుల కంటే రైతులు ఒక్కరూపాయి తక్కువ ధరకు అమ్మినా రైతులపై దాడులు చేస్తున్నారు.

### ఎస్టేట్ అధికారి లేక ఇబ్బందులు..

ప్రతీ రైతు బజార్‌కు ఒక ఎస్టేట్ ఆఫీసర్ ఉంటాడు. వికారాబాద్ రైతు బజార్ ప్రారంబించి రెండు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఎస్టేట్ అధికారిని నియమించలేదు. దీంతో రైతు బజార్‌లో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారింది. రైతులకు తూకం వేసేందుకు కాంటలు ఇవ్వక పోవడంతో రైతులు ఇంటి నుంచి కాంటలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకుంది. మండల తహసీల్దార్ మూడు నెలల కాలవ్యవది కలిగిన రైతు బజార్ కార్డును రైతులకు ఇవ్వాల్సి ఉంటుంది. రైతులు ఏ పంటవేశారనే విషయాన్ని క్షేత్ర స్థాయిలో రెవెన్యు సిబ్బంది పరిశీలించి ఈ కార్డుపై నమోదు చేస్తారు. తహసీల్దార్ ఇచ్చిన రైతు బజార్ కార్డును బట్టి రైతు బజార్ ఎస్టేట్ అధికారి రైతులు తాము పండించిన కూరగాయలు విక్రయించేందుకు అనుమతి ఇస్తారు. అదే విధంగా తూకం వేసేందుకు తూకం యంత్రాలు, కాంటలు ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం వికారాబాద్ రైతు బజార్‌లో ఒక్కరి వద్ద కూడ ఈ రైతు బజార్ కార్డులు కనిపించడంలేదు. ఎస్టేట్ అధికారి లేక పోవడం మూలంగా అక్కడ ఇష్టారాజ్యంగా మారింది.



రైతు బజార్‌లో తిష్టవేసిన వ్యాపారులు



### అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతుల సంక్షేమాన్ని ధృష్టిలో ఉంచుకుని ఈ రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైతు బజార్ నిర్వాహనం అస్తవ్యస్తంగా మారింది. వ్యాపారుల వద్ద నుంచి మాముల్లు దండుకుని మార్కెట్ కమిటీ పాలక వర్గం, అధికారులు పట్టించుకోవడం లేదు.

- యూత్ కాంగ్రెస్ వికారాబాద్ డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి



### నెలాఖరులోపు ఎస్టేట్ అధికారిని నియమిస్తాం

సిబ్బంది సరిపడా లేకపోవడం ఇబ్బందిగా మారింది. రైతు బజార్ పూర్తిగా తమ ఆధినంలో ఉన్నా ఏస్టేట్ అధికారి, సూపర్ వైజర్లు లేక ఇబ్బందులు ఉన్నాయి. ఇప్పటికే ఎస్టేట్ అధికారి, ఒక సూపర్ వైజర్‌ను నియమించేందుకు ప్రభుత్వం రిక్రూట్ మెంట్‌ను చేపట్టింది. ప్రస్తుతం నియామక ప్రక్రియ కొన సాగుతుంది.

- శ్రీనివాస్. మార్కెట్ కమిటీ సెక్రటరీ, వికారాబాద్.

# తోడేస్తున్నారు..

● యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా ● కబోదిలా వరిఇన అధికార యంత్రాంగం
● పర్మిట్లపేరుతో చెరువులు, వాగులను తొవ్వుతున్న ఇసుక వ్యాపారులు
● ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలల్లో కృత్రిమ ఇసుకతయారీ
● చోటా, మోటా నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న ఇసుకాసురులు



ఇసుక కోసం తీసిన గోతులు

**ఆమనగల్లు:** ఇసుక వ్యాపారులు ఇష్టారాజ్యమేలుతున్నారు. ఆమనగల్లు , కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధిలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా, నిర్భయంగా కొనసాగిస్తున్నారు. ఇసుకాసురుల చేతివాటంతో నిఘా నేత్రం నిద్రపోతుంది. రాత్రి, పగలనక చెరువులు, వాగులు వ్యాపారులు తోడేస్తున్నారు. కొన్నిచోట్ల చెరువులు, కుంటల నుంచి, సొంతపొలాల నుంచి మట్టిని తీసుకువచ్చి మరోచోట కృత్రిమ ఇసుక తయారు చేస్తున్నారు. ప్రభుత్వ పనులు, పర్మిట్ల పేరుతో కొద్ది రోజు లుగా కొందరు వ్యాపారులు, కొందరు అధికారులు చేతులు కలిపి నిత్యం ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా వందల ట్రిప్పులు ఇతర పనులకు ఇసుక తరలిస్తూ లక్షలు వెనకేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. నిర్భయంగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఆయా మండలాల్లో సర్వత్రా విమర్షలు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి, ఇళ్లలో చిన్న చిన్న మరమత్తు పనులకు సామాన్యులెవరైన ట్రాక్టర్, ఎండ్లబండ్ల ద్వారా ఇసుక తెప్పించుకుంటే అదెదో పెద్ద తప్పుగా భూతద్దంలో చూపించి తమ ప్రతాపం చూపే పోలీస్‌పవర్ ఇప్పుడు మాత్రం కబోదిలా మారింది. ఇటీవల మిషన్ భగీరథ పేరుతో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలో ఇసుక అక్రమ రవాణకు రెక్కలొచ్చాయి. ఇసుక రవాణను అడ్డుకుంటే అభివృద్ధి ఆగిపోతుందని తామే చూసి చూడనట్లు వ్యవహరించాల్సి వస్తుందని చేయితడుస్తున్న కొందరు అధికారులు తమ తప్పి దాన్ని కప్పిపుచ్చుకునే కొత్త నాటకానికి తెరలేపారు. ఇసుక అక్రమ రవాణలో కొందరు చోటమోట నాయకులకు కూడ సంబందాలు ఉం డడంతో ఎవరైన అక్రమ రవాణ గురించి అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు నోటి దురుసుతో బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కొన్ని గ్రామాలలో ఇసుక కోసం తీసిన గోతులు బావులను తలపిస్తున్నాయి.

### కృత్రిమ ఇసుక తయారీ

కొందరు ఇసుకా సురులు పొలాల్లో లారీల కొద్ది మట్టిని తీసుకువచ్చి మో టార్ల ద్వారా కృత్రిమ ఇసుక తయారు చేస్తూ పట్టణాలు, గ్రామాలకు తరలించి ట్రాక్టర్ ఇసుక 4 నుంచి 6వేలు, టిప్పర్‌కు 8 నుంచి 14 వేల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లిలో పెద్ద ఎత్తున ఇసుక డంపులు ఏర్పాటు చేసుకొని రాత్రి వేళలలో గుట్టు చప్పుడు కాకుండా ఆమనగల్లు, తలకొండపల్లి మండలాలకు తరలిస్తున్నారు. పలువురు రైతుల పొలాల్లో ఇసుక మేటలు ఉన్నాయి. దీనికి రైతులకు కొంత మేర డబ్బు ఇచ్చి చివరకు ఎక్స్‌కావేటర్ల ద్వారా కూడా ఇసుక తోడేస్తున్నారు. శెట్టిపల్లి, కోనాపూర్, మేడిగడ్డ, శంకర్‌కొండ, రాంనుంతల, వితాయిపల్లి తదితర ప్రాంతాలలో కూడ కృత్రిమ ఇసుక తయారవుతున్నట్లు ఫిర్యాదులున్నాయి. గౌరారం, శెట్టిపల్లి, సీతారంనగర్ తండాలకు చెందిన ముగ్గురు వ్యాపారులు అధికారుల, ప్రజాప్రతినిధుల అండదండలతో ఇసుక వ్యాపారులు మాఫీయాను తలపించే రీతిలో సాగిస్తున్నారు. అప్పుడప్పుడు ఎవరైన ఫిర్యాదులు చేస్తే పట్టుకుంటున్న అధికారులు ఆతర్వాత వాటికి పర్మిట్లు ఉన్నాయని వది లేస్తుండడం గమనార్హం. కడ్తాల మండలం మైసి గండి తండాలు, గోవిందాయిపల్లి, ముద్వి న్, మర్రిపల్లి, రావిచేడ్, వాస్ దేవ్‌పూర్, బాలాజీనగర్ తండా, చరికొండ, అన్మాస్‌పల్లి, తలకొండపల్లి మండలం పడకల్, రామ కృష్ణాపూర్, చీపు నుంతల, చుక్కాపూర్, యెడవల్లి, మాడ్గుల మండలం ఆర్కపల్లి, సుద్దపల్లి, కలకొండ, దిల్‌వార్‌కాన్‌పల్లి, అవురుపల్లి, ఇర్విన్, అప్పారెడ్డిపల్లి, నల్లచెరువు, అన్నె బోయిన్‌పల్లి తదితర గ్రామాల నుంచి కూడ ఇసుక అక్రమ రవాణ తరుచూ సాగుతుందన్న ఆరోపణాలున్నాయి. వెల్దండ మండలం అజిలాపూర్, అంతిరెడ్డిపల్లి నుంచి కూడ ఆమనగల్లుకు ఇసుక అక్రమ రవాణ యథేచ్ఛగా సాగుతుంది. అసలే వర్షాభావ పరిస్థితుల నేపధ్యంలో భూగర్భ జలాలు అడుగంటి రైతులు సాగుకు దూరమ వుతున్నారు. తాగునీటికి కూడ తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణ, తోడకంతో నీరు పాతాళానికి పడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేర పరిశోధన విషయంలో పకడ్బందీగా వ్యవహరించే సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషన రేట్లకు ఓ గొప్ప పేరుంది. కాగా జిల్లాల పునర్విభజనలో భాగంగా మహ బూబ్‌నగర్ నుంచి రంగారెడ్డిలో కలిసిన ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల లో ఇసుక రవాణకు బ్రేకు పడు తుందని భావించిన అందుకు విరుద్దంగా నాటి పాలమూరు జిల్లా కంటే నేడు ఎక్కువగా సాగుతుండడం విమర్శలకు తావిస్తుంది.

# What is 'BHARAT 22' ?

## BANK PO/ CLERKS EXAM SPECIAL

### BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

**1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?**
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

**2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?**
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

**3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).**
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

**4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).**
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

**5. Cash Management Bills will have the generic character of which of the following ?**
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

**6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?**
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

**7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?**
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

**8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?**
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

**9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?**
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

**10. Which categories come under 'priority sector' in banks?**
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

**11. What is 'BHARAT 22' ? Give details ?**
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

**12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?**
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

**13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?**
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

